సంపుటం 12 సంచిక 347

రిజిస్టరీ నం, H 45; స్థాపితము 1925

గోలకొండపత్రిక

12-12-1959 హైద్రాబాదు శనివారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డిఎం.ఏ

4 పేజీలు
7 నయాపైసలు

101080 101080

కోరంలేక పార్లమెంట్ ఉభయసభలు వాయిదా

న్యూఢిల్లీ, డిసెం 11

ఈవేళ సాయింత్రం రాజ్యసభ గంటసేపు ముందుగాను, లోకసభ 40 నిముషాలు ముందుగాను వాయిదా పడాల్సి వచ్చింది. సభాకార్యక్రమాల నిర్వహణకు వలసిన కోరం సమకూరలేదు. సభ్యులంతా ప్రపంచ వ్యవసాయ ప్రదర్శన ప్రారంభోత్సవానికి వెళ్ళి పోవడంతో యీపరిస్థితిపర్వడింది.

ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తానీవేళ పత్రికలే చూడలేదని అందుకు తీరిక దొరకలేదని ప్రస్తావించారు. ఉదయమే ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవానికి హాజరుకావాల్సి వచ్చింది.

వి. ఎస్. నారాయణ
గద్వాల & బొంబాయి బట్టల దుకాణం
3121, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్– (ఆ. ప్ర.)
తగ్గింపు ధరలకు లభించును
క్రిస్మస్ పండుగ
గురించి సరికొత్త డిజైనుల బట్టలు తెప్పించబడినవి.
Lazmi & Co.

రైతాంగం ప్రపంచవ్యవసాయ సరళిని గమనించి పెంపొందాలి



అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ డిసెంబర్ 9వ తేదీ సాయింత్రం భారతదేశ పర్యటనకు ఢిల్లీవచ్చినప్పటి చిత్రం. విమానాశ్రయంలో ఆయనకు స్వాగత మిచ్చిన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్, శ్రీమతి ఇందిరాగాంధీ, డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూలను యిందు చూడవచ్చు.

ఈయువతరంవారే ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతరింప జేయాలి

అంతర్జాతీయ నిబంధనావళికై ఐక్ ప్రస్తావన: ఢిల్లీ యూనివర్సిటీలో గౌరవపట్టప్రదానం

న్యూఢిల్లీ, డిసెంబరు 11

అమెరికా అధ్యక్షుడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేటి ఉదయం ఢిల్లీవిశ్వవిద్యాలయ ప్రత్యేక స్నాతకోత్సవ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ ప్రపంచ దేశాలన్నిటికీ వర్తించే అంతర్జాతీయ నిబంధనావళిని నెలకొల్పాలని కోరారు. ప్రచ్ఛన్న యుద్ధాన్ని అంతం చేయాలనికూడా ఆయనన్నారు.

ఇందుకుగాను విద్యాకేంద్రాలలోని యువకులు సత్యం, వివేకంతో సమీకరించబడాలని ఐసెన్‌హోవర్ అన్నారు.

ఢిల్లీవిశ్వవిద్యాలయంలో ఛాన్సలర్ డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆయనకు గౌరవ డాక్టరేట్ (డి.లి) ఐహూకరించారు. విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన యీఉత్సవానికి సుమారు 5000 మంది విద్యార్థులు హాజరైనారు. ఐసెన్‌హోవర్‌కు ఇరువైపులా ఛాన్సలర్ దుస్తులతో డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ ఆసీనులయ్యారు. పైపు చేయబడిన ప్రసంగాన్ని ఐసెన్‌హోవర్ చదివారు మధ్య మధ్య సభికులు హర్షధ్వానాలు చేశారు.

వేదికపై వైస్‌ఛాన్సలర్ డా॥ వి. కె. ఆర్. వి. రావు, సర్దార్ పణిక్కర్, శ్రీమతి రాజకుమారి అమృత్‌కౌర్ ప్రభృతి ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఆసీనులై ఉన్నారు.

ఋగ్వేదంనుండి ఒక చరణాన్ని విద్యార్థినులు పఠించడంతో స్నాతకోత్సవం ప్రారంభమైనది.

ఆతరువాత డా॥ రాధాకృష్ణన్ రిపోర్టు చదివారు. అందులో ఐసెన్‌హోవర్ శాంతి యాత్రికుడనీ, ప్రపంచాభివృద్ధికి కంకణం కట్టుకొన్న యుగపురుషుడనీ, భారత ప్రజల పరమ మిత్రుడనీ పేర్కొనబడింది. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో గొప్ప సైనికుడుగా, యుద్ధాన్ని నివారించ గోరుతున్న మహోన్నతమైన రాజనీతిజ్ఞుడుగా కూడ ఐక్ వర్ణించబడినారు.

ప్రపంచంలో శాంతి సాధన

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేటి ఉదయం అమెరికా రాయబారి కార్యాలయానికి వెళ్ళి కార్యాలయ బృందంతో మాట్లాడటంతో నేటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ ప్రసంగిస్తూ యిద్దరు ముగ్గురు రాజకీయ నాయకులులేక అగ్రరాజ్యాధినేతలు శిఖరాగ్ర సమావేశం జరపడంవలన మాత్రమే ప్రపంచశాంతి నెలకొనదనీ, ప్రజలు ప్రజలతో మాట్లాడటంవలననే అది సాధ్యమనీ అన్నారు.

రాయబారి కార్యాలయం నుండి ఐసెన్‌హోవర్ కారులో ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వచ్చారు. దారికిరువైపులా వేలాది ప్రజలు నిలబడి ఆయన వెడుతున్నప్పుడు హర్షధ్వానాలు చేశారు. పాతఢిల్లీ ప్రధాన వీధులన్నీ చక్కగా అలంకరించబడినవి. ఎర్రకోట, జామామసీదువద్ద జనసమూహం మరీ ఎక్కువగా ఉంది. ఆయన కారుపై ఎన్నోపూలు చల్లబడినవి.

శాంతి సందేశం

అమెరికా రాయబారి కార్యాలయంలో ప్రసంగిస్తూ అమెరికా శాంతి కాముకత్వాన్ని గురించి తాను చాల ఎక్కువగా చెబుతున్నానన్నారు. అన్ని దేశాల ప్రజలూ యీ విషయంలో అమెరికా ప్రజలవలెనే ఆలోచిస్తున్నారు సమరంకావాలనికోరే వ్యక్తి నీతాను చూడలేదన్నారు. యుద్ధరంగంలోకి తన భర్త, కుమారుడు, తండ్రిని పంపాలనే ఏస్త్రీనీ చూడలేదు.

అమెరికా రాయబారి బంకర్ ఉద్యోగులందరినీ ఐసెన్‌హోవర్‌కు పరిచయంచేశారు.

శాంతికొరకై ప్రజలు తపించిపోతున్నారు. ఏదేశ ప్రజల విషయంలోనూ యిందులో తేడాలేదు. ఐతే ప్రభుత్వాలే తమ ప్రజలవాంఛాల్ని అవగాహన చేసుకోవడంలేదు. ప్రభుత్వాలే సమస్యల్ని సృష్టిస్తున్నవి.

ప్రజాస్వామ్యంలో గొప్పప్రయోగం

ఢిల్లీవిశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యములో భారతదేశం గొప్పప్రయోగం చేస్తున్నదన్నారు.

అంతర్జాతీయ ట్రిబ్యునల్

ఒకే చట్టం క్రింద ప్రజలంతా శాంతి వాతావరణంలో జీవించే ప్రపంచ వ్యవస్థ సాధనకు ఒక అంతర్జాతీయ న్యాయస్థానాన్ని నెలకొల్పాలని ఐసెన్‌హోవర్ అన్నారు.

ఛాన్సలర్ డా॥ రాధాకృష్ణన్ ఈ యీ సందర్భంలో ప్రసంగిస్తూ ఐసెన్‌హోవర్ యీ విశ్వవిద్యాలయపు "యువక పట్టభద్రుడని", ఆయన భవిష్యత్తుకొరకు పనిచేయాలనీ అన్నారు. ఇప్పుడు భూత భవిష్యత్ వ్యవస్థలకు పోటీ జరుగుతున్నది. రాజకీయ, ఆర్థిక సాంఘిక, సైనికఅంశాలపై పాతధోరణులు మారాలి. మొత్తం మానవ జాతికై ప్రజలు పోరాడాలిగాని యీ మారిన పరిస్థితులలో శేషం ఒకదేశం అంటూ కూర్చుండరాదన్నారు.

ఐసెన్‌హోవర్ శాంతిసాధనకు చేస్తున్న కృషికి రాధాకృష్ణన్ జోహార్లర్పించారు.

ప్రసంగానంతరం రాధాకృష్ణన్ హర్షధ్వానాలమధ్యఐసెన్‌హోవర్‌తో కరచాలనం చేశారు.

మరొక అపూర్వ సన్మానం

ఐసెన్‌హోవర్ ఢిల్లీ విశ్వవిద్యాలయానికి వెడుతూ పాతఢిల్లీ మీదుగా కారులో వెళ్ళినప్పుడు మొన్న ఢిల్లీకి వచ్చినప్పటివలె అపూర్వస్వాగతసన్మానాన్ని పొందారు. ఆయనకారు ప్రజలు చల్లినపూలతో నిండిపోయింది. ఆయన చలికి వేసుకొన్న ఓవర్‌కోట్ అంతా పూలరేకలతో కనిపించినది. ఆరుమైళ్ల దారిపొడవునా ఐసెన్‌హోవర్ కారులో దాదాపు నిలబడే ఉన్నారు.

పూలవర్షంనుండి అనేకసార్లు చేతులతో ఆయన ముఖాన్ని రక్షించుకోవలసి వచ్చింది, ఆయన యీ కారు ప్రయాణంలో చారిత్రకమయిన ఎర్రకోటను, జామామసీదునుబయటనుండే చూశారు.

దార్యాగంజిలో స్త్రీలు పురుషులు, పిల్లలు యిండ్ల పైకప్పులు కూడ ఎక్కి ఐసెన్‌హోవర్ దర్శనంచేసుకొన్నారు. కాశ్మీర్ గేట్‌వద్దకూడ విపరీతమయిన జనసమూహం చేరింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి తిరిగి రాష్ట్రపతి భవనానికి వస్తుండగా కూడ ఐసెన్‌హోవర్ వేలాది ప్రజల పూలవర్షంలో "తడిసి"పోయారు. "శాంతి దూత" అంటూ తోరణాలు అలంకరించబడినవి అమెరికా పాఠశాల వద్ద ఐసెన్‌హోవర్ కారు కొంతసేపాగింది. అక్కడి పిల్లలాయనకు స్వాగతము చెప్పారు.

రాష్ట్రపతి భవనంనుండి ఐసెన్‌హోవర్ తన గౌరవార్థం జరిగిన విందులో పాల్గొనడానికి అమెరికారాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ యింటికి వెళ్ళారు.

రెండు బిల్లులకు అసెంబ్లీ ఆమోదం

మరోబిల్లు ప్రజాభిప్రాయ స్వీకారానికి నివేదన, సెలక్టుకమిటీ నివేదికపరిశీలన వాయిదా

హైద్రాబాద్, డిసెం 11

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు రెండుబిల్లుల్ని ఆమోదించి, మిరో బిల్లును ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం సర్క్యులేట్ చేయడానికి నిర్ణయించినది.

నివరి బిల్లు మద్రాసు జంతువులు, పశుల వధ నిషేధ చట్టం (1956) సవరణకు ఉద్దేశించ బడింది.

ఆమోదించ బడిన బిల్లులు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీల బిల్లు, ఆంధ్రప్రదేశ్ ప్రాచీన కట్టడాలు, పురాతన స్థలాలు, అవశేషాల పరిరక్షణ బిల్లు.

లైబ్రరీల బిల్లు ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో పబ్లిక్ లైబ్రరీలను నెలకొల్పి, పోషించడానికిగల శాసనాల్ని సమీకరించడానికి ఉద్దేశిస్తున్నది. రెండవ బిల్లు జాతీయ ప్రాముఖ్యం గల శిథిలాలు, కట్టడాలుగాక మిగిలినవురావస్తు సంపదను పరిరక్షించడానికి ఉద్దేశిస్తున్నది.

ప్రస్తుతం ఆంధ్రలో మద్రాసు పబ్లిక్ లైబ్రరిచట్టం 1948, తెలంగాణలో హైద్రాబాద్ పబ్లికు లైబ్రరీల చట్టం అమలులో ఉన్నవి. ప్రస్తుత బిల్లు రెండుచట్టాల్ని రద్దుచేస్తుంది.

ప్రస్తుతంవలె రూపాయికి ఆరుపైసలు గాక నాలుగు నయాపైసలచొప్పున లైబ్రరిసెస్సు సేకరణకు ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది. దీనిఫలితముగా ప్రభుత్వం స్థానిక లైబ్రరికి, హైద్రాబాద్‌లోని అధికారికి చెల్లించవలసిన మొత్తంఏటా రు. 1.25 లక్షలు పెరుగుతుంది. ప్రస్తుతము ప్రభుత్వం ఆంధ్రలో రు. 2.5 లక్షలు, తెలంగాణలో (హైద్రాబాద్ నగరం మినహా) రు. 30 వేలు చెల్లిస్తున్నది.

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు తరపున ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రాచీన శిథిలాల పరిరక్షణకు ఉద్దేశించిన బిల్లును ప్రతిపాదించారు. శ్రీయుతులు కల్లూరుసుబ్బారావు, వావిలాల గోపాలకృష్ణయ్య, ఆర్.బి. రామకృష్ణరాజు, శ్రీమతి మాసుమా బేగం బిల్లుపై ప్రసంగించారు విద్యామంత్రి చర్చకు సమాధానము చెబుతూ సభ్యుల సూచనల్ని దృష్టిలో ఉంచుకొంటానని అన్నారు.

విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు ప్రతిపాదించిన లైబ్రరీలబిల్లుపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సవరణల్ని చాలవరకూ మంత్రి ఆమోదించారు.

జంతు బలినిషేధం బిల్లు

జంతు బలి నిషేధ బిల్లును హోం మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు ప్రతిపాదిస్తూ యిందులో వివాదాంశాలు లేనందున సభ ఆమోదించాలన్నారు.

శ్రీ షుకూర్ బేగ్ (కాం) యీ బిల్లు ముస్లింలదర్గాలకు నష్టం కల్గించేటట్లున్నది గనుక ప్రజాభిప్రాయానికి నివేదించాలన్నారు. శ్రీ యుతులు కల్లూరు సుబ్బారావు, రాజేశ్వరరావు, సి. పి. తిమ్మారెడ్డి కూడ అదే అభిప్రాయం వెలిబుచ్చారు.

రెవిన్యూ మంత్రి శ్రీ కొండావెంకటరంగారెడ్డి మద్రాసు ఎస్టేట్ భూముల (అద్దె తగ్గింపు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్ట సవరణ బిల్లుపై సంయుక్త సెలక్టు కమిటీ నివేదికను పరిశీలించాలని ప్రతిపాదించారు. ఆనివేదిక తెలుగుప్రతి తమకింకా రాలేదని చాలమంది సభ్యులన్నారు. సెలక్టు కమిటీ చాలమార్పులు చేసింది గనుక జాగ్రత్తగాపరిశీలించవలసిఉందన్నారు

దానిపై స్పీకర్ నివేదిక పరిశీలన వచ్చే మంగళవారం జరుగుతుందని ప్రకటించారు.

పంచాయతీ ఎన్నికల నిర్వహణలోఅక్రమాలు

చర్చ జరపాలనే శ్రీ గౌతులచ్చన్న ప్రతిపాదనకు స్పీకర్ నిరాకరణ

హైద్రాబాద్, డిసెం 11

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో అక్రమాలు జరిగినవంటూ సభలో చర్చను జరపడమువలన ప్రయోజనమేమీ ఉండదని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు రాష్ట్రశాసనసభలో అన్నారు.

రాష్ట్రములోని గ్రామపంచాయతీలకు యిటీవల జరిగిన ఎన్నికల అక్రమాలపై చర్చను జరపాలని శ్రీ గౌతులచ్చన్న -స్వతంత్ర- తెచ్చిన ప్రతిపాదనను త్రోసివేస్తూ సప్లిమెంటరీ గ్రాంట్ల డిమాండ్లపై చర్చ జరిగినప్పుడుగాని మరో సందర్భములోగాని సభ్యుడు ఆవిషయాల్ని పేర్కొనవచ్చునని స్పీకర్ అన్నారు.

తెలంగాణలో పంటలు

తెలంగాణ ప్రాంతములో ఖరీఫ్ పంటలు చెడిపోవడమువలన ఏర్పడిన పరిస్థితిపై చర్చ జరపాలంటూ శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు -కమ్యూనిస్టు- ప్రతిపాదించదలచిన వాయిదా తీర్మానాన్ని కూడ స్పీకర్ త్రోసివేశారు. పంటలు చెడిపోయిన సందర్భములో భూమిశిస్తు బకాయలు, తక్కావీ అప్పులు వసూలు చేయబడటముతో రైతులు శోచనీయమైన పరిస్థితిలో పడినారని ఆప్రతిపాదనలో ఉంది.

రాష్ట్రములోని యితర ప్రాంతాల్లో పంటల నష్టము గురించి కూడ తనకు ప్రతిపాదనలు చేరినవనీ, వీటిపై వాయిదా తీర్మానాల రూపముగా గాక వేరే సమయాన్ని కేటాయించి చర్చ జరపడము మంచిదనీ స్పీకర్ అన్నారు. చర్చ జరిగే తేదీ, సమయాలను బ్యుజినెస్ కమిటీ నిర్ణయిస్తుంది.

నిరశన దీక్షలు

చీరాల, డిసెం 11

దేశమంతటా ఆహారధ్యానాల సమాన ధరల నిర్వహణను, చవుకధరల దుకాణాల ఏర్పాటునుకోరుతూ శ్రీ గోలి శంకరయ్య అను కాంగ్రెసువాది గత ఆరు దినాలుగా నిరశనదీక్ష పూనారు. ఆయన మౌనంకూడావహిస్తున్నారు.

ప్రపంచశాంతికై జగజ్జనినికోరుతూ రాజమండ్రి ఇన్నీసుపేటలో శ్రీ పి. సూర్యప్రకాశరావు అను కాంగ్రెసువాదికూడా 14 దినాల నిరశన దీక్ష ప్రారంభించినట్లు తెలిసింది.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

ఆకలిపై యుద్ధం ప్రకటించ గలగాలని ఐక్ ప్రసంగం

ఐసెన్‌హోవర్ హాజరుకావడం శుభప్రదమని ప్రధాని నెహ్రూ స్వాగతం

న్యూఢిల్లీ, డిసెంబరు 11

తాము గడించిన అనుభవం ఎంత విలువైనదైనప్పటికీ అంతటితో ఊరుకోకుండా, అధునాతన శాస్త్రీయ విధానాలను నూతన పద్ధతులను అనుసరించి దేశావసరాలను సంపత్తిని వినియోగించుకుంటూ ఆధునికవ్యవసాయానికి పూనుకోవాల్సిందిగా రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ దేశంలో రైతాంగానికి విజ్ఞప్తిచేశారు. ప్రపంచంలో ప్రప్రథమంగా భారతదేశంలోనే ఏర్పాటయిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనానికి రాష్ట్రపతి యీసాయంత్రం ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ప్రారంభోత్సవంతోపాటు ప్రదర్శనంలోని అమెరికాశాలకు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రారంభోత్సవం కావించాడు. రాష్ట్రపతి భవన్ నుండి డా॥ ప్రసాద్, డా॥ ఐసెన్‌హోవర్‌లు కారులో బయల్దేరి హైద్రాబాద్ భవనానికివచ్చి అక్కడ సంప్రదాయకమయిన రాష్ట్రపతి శకటంలో వ్యవసాయ ప్రదర్శన స్థలానికి వచ్చారు.

నేడు రాష్ట్రపతి ప్రారంభించిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో 14 దేశాలు, రెండు అంతర్జాతీయవ్యవస్థలు, దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలూ, ప్రయివేట్ సంస్థలూ పాల్గొంటున్నాయి. ఈ ప్రారంభోత్సవానికి ఢిల్లీ ప్రముఖులు, పౌరులేకాక చాలమంది రైతులుకూడా హాజరయ్యారు. లాంఛనాదికాలు ముగిసిన తరువాత ఇద్దరు ప్రెసిడెంట్లను, నెహ్రూను, భారత దేశాన్ని అభినందిస్తూ ఆలపింపబడిన స్వాగతగీతంతో ప్రారంభోత్సవ సభ మొదలైంది. చివరకు జానపద నృత్యాలు కూడా ప్రదర్శించ బడ్డాయి.

ఈ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం విజయవంతం కావాలని కోరుతూ పాల్గొంటున్న 14 దేశాల ప్రభుత్వాధిపతులనుండేకాక రష్యా ప్రధాని కృశ్చేవ్, చైనా అధ్యక్షుడు లోపాకలీలనుండికూడా సందేశాలుచేరాయి

డా॥ పంజాబ్‌రావు స్వాగతోపన్యాసం

భారత కృషిక్‌సమాజ్ అధ్యక్షుడు కేంద్ర వ్యవసాయ మంత్రి అగు డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ స్వాగతోపన్యాసమిస్తూ భారతకృషిక సమాజం ఆధ్వర్యాన యీ ప్రదర్శన ఎలా ఏర్పాటు చేయబడిందీ దాని ఏడాది కృషి నివేదించారు. ఈప్రదర్శన జరపాలన్న తన అభిప్రాయాన్ని గత యేడాది వ్యక్తం చేసినప్పుడు అప్పటి ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జైన్ చాల ప్రోత్సాహమిచ్చి పనినడిపించినట్లాయన పేర్కొన్నారు. డా॥ ఐసెన్‌హోవర్ కూడా హాజరుకావడంవల్ల యీప్రదర్శనకు ఒకప్రత్యేకత ఏర్పడిందని ఆయన ప్రస్తావించారు.

దేశంలో క్షుద్బాధా నివారణనిధి ఒకటి ఏర్పాటు చేయాలని తలపెట్టబడుతున్నట్లు రైతులకు వ్యవసాయ పరిశోధనలో ప్రోత్సాహం కల్పించి జాతీయ సహకార రైతు బ్యాంకు స్థాపించదలుస్తున్నట్లు కూడా డా॥ పంజాబ్‌రావు ప్రకటించారు.

డా॥ పంజాబ్‌రావు ఉభయ అధ్యక్షులకూ ప్రత్యేకం దక్షిణాదినుండి వడ్లగింజలు ఇతర ధాన్యాలులేసులతో తయారుచేసి తెప్పించబడిన దండలను వేసి అలంకరించారు.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం 50 లక్షల చదరపు టడుగుల వైశాల్యంలో ఏర్పాటుచేయబడిన బ్రహ్మాండమైన ప్రదర్శనం.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శన ప్రారంభోత్సవానికి ఏర్పాటైన వేదికపై ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, ఆహారమంత్రి శ్రీ పాటిల్, కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతిఇందిరాగాంధి, ఐసెన్‌హోవర్ కుటుంబంకూడా ఆసీనులయ్యారు.

ప్రధానినెహ్రూ ప్రసంగం

ప్రపంచాన్ని కలవర పెడుతున్న విభిన్న ఆదర్శాలు, కార్యక్రమాలు, ఆలోచనల మధ్య కూడా మానవజాతి శ్రేయోభివృద్ధికి సమైక్యత, సహకారావశ్యకత కలవనీ కలిసి పనిచేయడం ముఖ్యాంశంగానే ఉన్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ స్వాగతోపన్యాసానంతరం ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ డా॥ ఐసెన్‌హోవర్‌కు ప్రత్యేకాభినందనలు తెలిపారు. నేడు యీప్రదర్శన ప్రారంభోత్సవ ఘట్టం చాల శుభముహూర్తమనీ ముహూర్తమంటే జ్యోతిష దృష్టితో తాను ప్రస్తావించడం లేదనీ నెహ్రూ అన్నారు. ఐక్ హాజరు కావడమే శుభసూచకమంటూ శ్రీనెహ్రూ భారతదేశం ఎంతగా గతంలో వెళ్ళుతన్నుకొని నిల్చినా భవిష్యత్తు పై చూపునుంచి పారిశ్రామిక సాంకేతికరంగాల్లో లోటును భర్తీచేసుకోదలుస్తున్నదన్నారు శాస్త్రీయప్రగతి ఎంతగోచరిస్తున్నప్పటికీ భారతదేశం నేలతల్లిని నమ్ముకొనే జీవిస్తుందనికూడా శ్రీ నెహ్రూ ప్రకటించారు. అందుకే భారతదేశమంటే వ్యావసాయిక దేశమన్న ఖ్యాతివచ్చిందన్నారు. ఆకలిదప్పుల తీర్చి ప్రజలకనీసావసరాల్ని తీర్చడానికి భారతదేశము ప్రధాన పరిశ్రమ వ్యవసాయమేనంటూ ప్రధానినెహ్రూ యీరంగంలోకూడా సహకార కృషి ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

ఐసెన్‌హోవర్ పిలుపు

నెహ్రూ అనంతరం ఐక్ ప్రసంగిస్తూ మానవులను ఉన్నతుల్ని చేయగల యుద్ధాన్ని ప్రపంచంలో ఆకలి నిర్మూలనుద్దేశించి నిర్వహించడం అవసరమన్నారు.

ఈనాడు ప్రజలవద్ద ఆకలిని నిర్మూలించే విజ్ఞాన విశేషాలున్నాయంటూ ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో అమెరికాశాలయందు "ఆహారం, కుటుంబం, స్నేహం, స్వాతంత్ర్యం" ఈనాల్గు అంశాలాధారంగాప్రదర్శింపబడిన విశేషాలద్వారా ఆకలిపై యుద్ధాన్నిప్రకటించే ఆదర్శం వ్యక్తం చేయబడిందన్నారు.

ఇండియాకు తామెంత మద్దతు నిస్తున్నా ఒక సోదర శాంతికాముక రిపబ్లిక్‌కు మద్దతునిస్తున్నామనే అమెరికా తలపోస్తుందనిఐక్ పేర్కొన్నాడు

ఇటువంటి ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం మున్నెక్కడా నిర్వహించబడలేదు. మొదటిసారిగా భారతదేశం యీవనికి పూనుకోడం చాల సబ్బైన విషయం. మానవునిప్రాథమికవృత్తిగా పౌరుల జీవితాభివృద్ధికి గట్టి హామీగా వ్యవసాయాన్ని భారత దేశం పరిగణిస్తుండడమే ఇందుకు హేతువుఅని ఐక్ అన్నాడు. వ్యవసాయ రంగంలో అమెరికా శాస్త్రీయ ఆధునిక పద్ధతులనెలా వినియోగించి మేళ్ళుపొందుతున్నదీ అమెరికా చాల విపులం చేయగలదని ఐక్ తెలుపుతూ అమెరికా శాలకు ప్రారంభోత్సవం జరిపాడు.

రాష్ట్రపతివిజ్ఞప్తి

దేశావసరాలకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతులపై వ్యవసాయాన్ని సాగించి అధికోత్పత్తి సాధించాల్సిందిగా ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రపతి రైతాంగాన్ని కోరారు.

భారతదేశం వ్యవసాయ రంగంలో చేస్తున్న కృషిని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ యీ ప్రదర్శనద్వారా గమనించగలరని ఆశిస్తూ తాను ఎలా రైతు కుటుంబానికి చెందినవాడినో ఐక్ కూడా అలాగే రైతు కుటుంబపు వ్యక్తికావడం తనకుకొంత గర్వదాయకంగా ఉందన్నారు.

భారతదేశం వెనుకన్నంతవరకు పారిశ్రామికాభివృద్ధికి పాటు పడుతున్నప్పటికీదేశంలోనిపరిశ్రమలన్నింటిలోనూ జీవనోపాధి పొందుతున్నవారికన్న ఎక్కువ సంఖ్యలో వ్యవసాయం జీవనోపాధిగా ఉన్నవారు కలిగినందున ఇంకా వ్యవసాయ రంగానికే ప్రాధాన్యం ఇవ్వబడుతున్నదని రాష్ట్రపతి చెప్పారు. ఇంతటి వ్యావసాయికదేశం కూడా అమెరికావంటి దేశాలనుండి ఆహారాన్ని దిగుమతి చేసుకోవలసిన పరిస్థితిలో ఉండడాన్ని కూడా రాష్ట్రపతి పేర్కొని దేశంలో ప్రకృతివాతావరణం, అరణ్య ప్రదేశాలు, నేద్యభూములరకాలు, అదనపుభూములు లేకపోవడం ఇవన్నీ సమస్యలవుతున్నాయనీ పెరుగుతున్న జనాభా మరొక పెద్ద సమస్య అనీ అధికోత్పత్తికి అనువైన అదనపు భూమి లేని పరిస్థితుల్లో ఆధునికవ్యవసాయపద్ధతులు, శాస్త్రీయ పరికరాల వినియోగం సహకారవిధానాలద్వారా ఇతర దేశాలు సాధించిన వ్యవసాయ ప్రగతిని భారతీయరైతులు గమనించి స్ఫూర్తి తెచ్చుకొని కృషిచేయడానికి యీప్రదర్శనం ఉపయుక్తమవుతుందని ఆశిస్తున్నానన్నారు.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనము భారతీయ రైతాంగంలో మార్పును కొనిరాగలదని రాష్ట్రపతిఆశిస్తూ తమ ప్రసంగాన్ని ముగించారు.

లక్నో విశ్వవిద్యాలయం మూసివేత

లక్నో, డిసెంబరు 11

ఒక ఉపాధ్యాయుడు అక్రమంగా వర్తించాడని ఆరోపిస్తూ విద్యార్థులు అల్లర్లు జరిపిన కారణంగా కాల నిర్ణయం లేకుండా విశ్వవిద్యాలయాన్ని మూసివేయాలని లక్నో విశ్వవిద్యాలయ అధికారులు నిర్ణయించారు.

ఆ ఉపాధ్యాయునిపై దర్యాప్తు జరిపి, అతనిని సస్పెండ్ చేయాలని కోరుతూ 6000మంది సభ్యులున్న విశ్వవిద్యాలయ విద్యార్థిసంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ

విద్యార్థులసంఘం నిన్న సమావేశమైనప్పుడు సెనేట్ నుండి సిండికేట్‌కు సంఘము తరపున పోటీచేయడానికి సంఘాధ్యక్షుడు శ్రీ గోపాలరావు ఎన్నికేను అభ్యర్థిగా నిర్ణయించినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ

ప్లానింగు ఫోరం యాజమాన్యములో నేటి ఉదయము 11 గంటలకు ఆర్ట్సు కళాశాల 57వ గదిలో ప్లానింగుఫోరం గోష్ఠి జరుగుతుంది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులసమ్మె

పదిమంది కార్యకర్తల అరెస్టు

భోపాల్, డిసెం 11

నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, మినిస్టీరియల్ ఉద్యోగులు సమ్మెకు పూనుకోరాదని నిషేధిస్తూ నిన్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసినప్పటికి దాన్ని ధిక్కరించి ఈవేళ మధ్యప్రదేశ్‌లోని మూడో తరగతి ఉద్యోగులు వేలువురు కార్యాలయాలకు వెళ్ళకుండా సమ్మె చేశారు. కొందరు ఉద్యోగులపై తీసుకోబడిన క్రమశిక్షణ చర్యలు ఉపసంహరించుకోవాలని వీరు కోరుతూ సమ్మె చేశారు. ఈ సమ్మె నిరవధికంగా సాగాలని ఉద్దేశించబడింది.

ఈ మూడో తరగతి ఉద్యోగులకు చెందిన యూనియన్‌ల ప్రధాన కార్యకర్తలు పదిమందిని నేడు ప్రభుత్వం అరెస్టు చేసింది. వీరు శుక్రవారం నుండి నిరాహార దీక్షపూని ఉన్నారు కూడా.

దివాన్‌దేవిడి వద్ద

13-12-59 ఆదివారం

ఉ॥ 10-0 గం॥ వేలం

పెద్ద మొత్తములో ఉన్న రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాఫ్టర్లు. కిటికీలు. జింక్ షీట్లు, ఇనుప కమ్ములు, గర్డర్లు మరియు అనేకములైన నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, క్రాకరి, డ్యూరీలు, ఉపయోగించిన ఫర్నిచర్ డిపార్టుమెంటు యొక్క 48 సైకిళ్ళు అనేక విధములైన ఉపయోగకరమైన వస్తువులు. డిశంబర్ 12 శనివారము తనిఖీ.

జె. మూసా & సన్స్

ఆక్షనీర్స్ ఫోన్; 5111.

నేడే చూడండి!

శభాష్ రాముడు

జగత్ టాకీస్ - సైదాబాదు

నేడు 3-00, 6-00, 9-30 గం॥

10 వ సంయుక్త వారం!

పాహిణి ఆర్టు ప్రొడక్షన్స్

బండరాముడు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, హేమలత, సూర్యకాంతం, రాజనాల, రమణారెడ్డి. రేలంగి,

రీగల్ - హైదరాబాదు.

రహత్ - ముషీరాబాదు

ఆటలు:- 2-30, 6-00, 9-30 గం॥

ప్రభాత్ - నిజామాబాదు.

భారత్ - మహబూబ్‌నగర్

పూర్ణ విడుదల.

(Nima)

వికారి సం॥ మార్గశిర శు॥ త్రయోదశి తె 5-14 ఫల 7 సా 4-36 తె వ 6-5 సంచి హనుమద్వ్రతం

(శాలివాహన శకము: 21-9-1881)

1959 డిసెంబరు 12 శనివారము

సాహిత్యకారులు

"సాహిత్యకారుల శక్తిని నేను గుర్తించగలిగితిని. సాహిత్యకారులలో గల శక్తిని మిక్కిలి గౌరవించుచున్నాను. సాహిత్యకారులు తమలోగల శక్తిని గుర్తించ జాలరు. ఎందుకనగ, యెవరి శక్తి గర్భితమై యుండునో ఆ శక్తిని ఆ వ్యక్తి గుర్తించలేక పోవుట సహజము."

--- వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 డిసెంబరు 12

శనివారము

వరకట్న నిషేధ శాసనము

వరకట్న నిషేధమునుగూర్చిన బిల్లును సమగ్రముగా చర్చించిన తరువాత లోకసభ ఆమోదించినది. ఈ ఆమోదము సందర్భమున కట్నమునుగూర్చి బిల్లులో గావించిన నిర్వచనము (సెలెక్టు కమిటివారు గావించినది) లో కొంత మార్పు చేయుట జరిగినది. వివాహ సందర్భమున ఉభయ పక్షాలు పరస్పరము యిచ్చుకొను బహుమతులు వరకట్నపు నిర్వచనమునుండి మినహాయించబడినవి. ఇందు ప్రతిపక్ష సభ్యులకు కొంత అసంతృప్తి కలిగించినది. అంతే కాదు, వరకట్నము యిచ్చినందుకు మరియు తీసికొనినందుకు విధించవలసిన శిక్ష తీవ్రమైనదిగా నుండవలెనని ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణలు కూడ నిరాకరించబడినవి. శిక్ష యొక్క స్వరూపమును నిర్ణయించుటలో న్యాయాధికారులకు విశాలమైన విచక్షణతో కూడుకొనిన అధికారాలు యీయబడినవి. ఈవిధముగా లోకసభ ఆమోదించిన శాసనము యావద్భారతానికి వర్తించగలదు.

వరకట్నము పద్ధతి కోరదగినది కాదు. కన్యాశుల్క, వరశుల్కముల వలన మన సమాజములో జరిగిన హాని అందరికి తెలిసియేయున్నది. ఈ దురాచారములను నిరసించుచు, కావలసినంత వాఙ్మయము గూడ వచ్చినది. వరకట్నాల వలన ఆర్థికముగా చితికిపోయిన కుటుంబాలు మన దేశమున అసేకము కలవు. అందుచేత యీ దురాచారమును తొలగించవలసిన ఆవశ్యకత కలదు. ఈ విషయమై యెటువంటి అభిప్రాయభేదము లేదు. అయితే యీ కార్యము సమర్థవంతముగా జరుగవలసియుండును. శాసనాల వలన, ప్రభుత్వపు ఉత్తరువుల వలన వరకట్నాల చీకటి బజారు చెలరేగి, మరికొన్ని క్లిష్ట సమస్యలు సమాజములో తలయెత్తు ప్రమాదము నుగూర్చి జాగ్రత్త వహించవలసియుండును. ఎందుకనగా, యిచ్చాలు సున్నితమైన సమస్య. వరకట్నాలు యిచ్చువారుగాని, తీసుకొనువారుగాని ఆ సత్యమును బయట పెట్టరు. ప్రభుత్వోద్యోగులు దానిని బయటపెట్టుటగూడ వారికి సమ్మతము కాదు. ప్రభుత్వోద్యోగుల ప్రమేయము కలుగని పరిస్థితిని కల్పించుటకు ఉభయ పక్షాలు ప్రబల ప్రయత్నము చేయగలవు.

ఈ బిల్లునుగూర్చి లోకసభలో ప్రసంగించుచు కేంద్ర న్యాయ మంత్రిగారు చేసిన ప్రసంగము గమనించదగియున్నది. ఆ ప్రసంగములో వారు "...ఈ శాసనమును అక్షరాల అమలుపరచుటలో చాల యిబ్బందులు కలవు. ప్రభుత్వమే సాంఘిక దురాచారాలను పూర్తిగా తొలగించగలుగుట సాధ్యము కూడ కాదు. శాసనాలను చేయుటతోపాటు యిటువంటి దురాచారాలకు వ్యతిరేకముగా సమాజములో చైతన్యమును, జాగృతిని కలిగించవలసి యుండును" అని తెలిపి, వాస్తవ పరిస్థితిని వెల్లడి చేసినారు.

ఇటువంటి దురాచారాలను ప్రభుత్వ స్థాయిలో శాసనాల ద్వారా మాత్రమే నిర్మూలించగలుగుట సాధ్యము కాదని మేము బహుపర్యాయములు సంపాదకీయముగా ఉద్ఘాటించియున్నాము. ఇటువంటి శాసనాలు అవసరమే. అందులో సందేహమేమియును లేదు. కాని యీ శాసనాలను కఠినముగా అమలు చేసినంత మాత్రాన ప్రయోజనము గలుగజాలదు. శాసనాలను తప్పించుకొనుటకు క్రొత్త క్రొత్త మార్గాల అన్వేషణ జరుగుచుండును. అందుచేత శాసనాలతోపాటు సమాజములో యీ విషయమై తగు ప్రచారము జరుగవలసియుండును. సమాజపు అంక వలన హెచ్చు ప్రయోజనము కలుగు అవకాశము కలదు. పెండ్లికొడుకుల తల్లిదండ్రులలో తగు హృదయ పరివర్తనము తీసికొనిరావలసి యుండును. విద్యావంతులైన యువకులు వరకట్నాలు తీసికొనక వివాహాలు చేసికొనుటకు శపథము చేసి, దానిని అమలు చేయవలసియుండును. ఇందుకొరకు సమాజ శ్రేయస్సు ఆశయముగా పని చేయు సంస్థలు, వ్యక్తులు తీవ్ర కృషి గావించవలసిన ఆవశ్యకత యెంతయో కలదు.

పాలస్తీనాకాందిశీకులకు విరాళం

భారత ప్రభుత్వంచే రు. 1 లక్ష

ఐక్యరాజ్యసమితి, డిసెం 11

ఐక్యరాజ్య సమితి పాలస్తీనా కాందిశీకుల సహాయ ఏజన్సీకి భారత ప్రభుత్వం విరాళంగా రు. 1,00.000ను శ్రీ హరీశ్వర్ దయాళ్ -ఇండియా- ప్రకటించారు.

భారతదేశమే విపరీతమైన కాందిశీక సమస్యతో సతమతమౌతున్నా ప్రభుత్వం యీ విషయంలో సహాయపడగోరుతున్నదని ఆయన కాందిశీకుల సహాయనిధి ప్రత్యేక సమావేశములో చెప్పారు.

సింహళంలో ప్రత్యేక తమిళ రాష్ట్రం

కావాలనే ప్రతిపదికపై కొత్తపార్టీ నిర్మాణం

కొలంబో, డిసెం 11

ఉత్తర సింహళంలోని తమిళప్రాంతములో ప్రత్యేక తమిళరాష్ట్రనిర్మాణ పార్టీపదికపై వచ్చే జనరల్ ఎన్నికలలో పోటీచేసే నిమిత్తం ఒకకొత్తపార్టీ నెలకొల్పబడింది.

మాజీమంత్రి శ్రీ సి. సుందరలింగం నెలకొల్పిన యీ పార్టీ ప్రతినిధిగా ఆయన ఒక్కరే గతపార్లమెంటుకు ఎన్నుకోబడినారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ స్కూల్స్

నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వ సూచనలు వచ్చిన తరువాత పరిశీలన

హైదరాబాద్, డిసెం 11

ఆధునిక సేద్య పద్ధతులపై రైతుల పిల్లలకు శిక్షణ యిచ్చేందుకు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పాఠశాలల్ని నెలకొల్పాలనే ప్రతిపాదనల్ని, యీ విషయమై భారత ప్రభుత్వ సూచనలు వచ్చిన తరువాత, పరిశీలిస్తామని నేడు రాష్ట్ర శాసనసభలో వ్యవసాయ మంత్రికి బదులుగా ఒక ప్రశ్నకు జవాబిస్తూ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు అన్నారు.

వ్యవసాయ పాఠశాలలు, టెక్నిక్ వ్యవసాయ పాఠశాలలు, గ్రామీణవ్యవసాయ సంస్థలు పనిచేసే విధానముపై పరిశీలించిన భారత ప్రభుత్వం నియమించిన ఒక కమిటీ, యిటీవలే తన నివేదికను సమర్పించినదని ఆయన న్నారు.

గెజిటెడ్ ఆఫీసర్లు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక ప్రశ్నకు జవాబిస్తూ రాష్ట్రాల పునర్నిర్మాణంవలన నష్టపడిన 225 మంది గజిటెడ్ ఆఫీసర్ల కేసుల్ని భారత ప్రభుత్వం నియమించిన సలహా సంఘాలకు నివేదించామన్నారు.

37 కేసులలో నిర్ణయం తీసుకోబడిందనీ, 66 కేసులలో కమిటీల సిఫార్సులకై ఎదురుచూస్తున్నామనీ ఆయనన్నారు.

రామగుండం పవర్

రామగుండం థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి రు. 2 కోట్ల 39 లక్షలు యింతవరకూ వెచ్చించబడినట్లు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు. ఆ ప్రాజక్టును పూర్తిచేయడానికి మరో రు. 14 లక్షలు కావాలన్నారు.

ఉద్యోగుల ప్రమోషన్లు

ముఖ్యమంత్రి శ్రీ వేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ గజిటెడ్, నాన్ గజిటెడ్ ఉద్యోగులు, శాఖాధిపతుల విషయమై ప్రొమోషన్ల సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ ఉద్యోగులమధ్య 2:1 నిష్పత్తిని పాటించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. రివర్టుఅయిన ఆంధ్ర ప్రొబేషనర్ల ప్రొమోషన్ల విషయంలోనే యీ నిష్పత్తి కచ్చితంగా పాటించబడుతున్నది.

ఉద్యోగుల విజ్ఞప్తులు

ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగం ప్రశ్నకు జవాబిస్తూ తెలంగాణ గ్రీవెన్సెస్ కమిటీకి పూర్వ హైదరాబాదు ప్రభుత్వ ఫస్టుగ్రేడ్ స్టెనోగ్రాఫర్లు,అసెంబ్లీ సెక్రటేరియట్‌లోని ఫస్టుగ్రేడ్ స్టెనోగ్రాఫర్లనుండి రెండు విజ్ఞప్తులు వచ్చినవన్నారు. కమిటీ యీ విజ్ఞప్తుల్ని పరిశీలించి, ఫస్టుగ్రేడ్ స్టెనోగ్రాఫర్లను సూపరింటెండెంట్లుగా తీసుకోవాలనే ప్రభుత్వ ఉత్తర్వులవలనవీరి డిమాండు నెరవేరగలదనేఅభిప్రాయానికి వచ్చిందన్నారు.

ముత్తదారీ విధానంరద్దు

రెవిన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి శ్రీ మచ్చరాజు ప్రశ్నకు జవాబిస్తూ ముత్తదారీ విధానాన్ని రద్దుచేసే ప్రశ్న ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు.

కరువు నివారణ పనులు

మంత్రి మరో ప్రశ్నకు జవాబిస్తూ 1958-59లో రు. 42,441, 1959-60లో రు. 50,000 కరువు నివారణ పనులకు ఖర్చు చేయబడిందన్నారు. అనంతపురంలో కరువు ప్రాంతాలులేవనీ, అయినా కొన్ని సహాయతా చర్యలు గైకొనబడినవని అన్నారు.

దేవనూర్ ప్రాజక్టు

పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ జె. వి. నర్సింగరావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ అంత ప్రయోజనకరమైనదికాదని తేలడంవలన దేవనూరు ప్రాజక్టు ప్రతిపాదన విరమించుకోబడిందన్నారు.

చక్కెరధర నిర్ణయం

వ్యవసాయ మంత్రికి బదులు విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు జవాబిస్తూ కేంద్రప్రభుత్వం చక్కెర ధరను నిర్ణయించగలదనీ, బోనసును నిర్ణయించగలదనీ, అది ఆంధ్ర ప్రదేశ్‌కు కూడ వర్తించగలదనీ అన్నారు.

హెచ్.ఎస్.సి; ఎస్.ఎస్.ఎల్.సి.

విద్యామంత్రి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబిస్తూ హెచ్. ఎస్. సి. పరీక్షలో ఒకటి రెండు సబ్జెక్టులలో 25శాతంమార్కులు వచ్చినా మొత్తంమీద సరాసరిని 35 శాతం వస్తే ప్యాసవవచ్చునని, వారు విశ్వవిద్యాలయ కోర్సులోకూడ చేర్చుకొనబడుతారనీ అన్నారు. ఎస్. ఎస్. ఎల్. సి. విషయమై ప్యాసవడం, ఫేలవడం అనే ప్రశ్న లేదు. రెండు విశ్వవిద్యాలయాలూ నిర్దేశించిన మార్కులువస్తే వాటికి అనుబంధించబడిన కళాశాలలలో చేర్చుకోబడుతారు. ప్రభుత్వోద్యోగాలలో ఎస్. ఎస్. ఎల్. సి. కి హెచ్. ఎస్. సి. అర్హతల్ని సమానంగా చూడటములేదనే ఆరోపణ నిజం కాదన్నారు. 1957- 58, 1958- 59 సంవత్సరాలలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు నిర్వహణవలన ప్రభుత్వానికి రు. 9,49,600 వచ్చిందన్నారు.

దక్షిణాహారమండలంలో బియ్యం సేకరణ

ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్లసంఘం విమర్శ

విజయవాడ, డిసెం 11

దక్షిణ ఆహారమండలంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల బియ్యం సేకరణను ఆంధ్రప్రదేశ్ రైస్‌మిల్లర్ అసంఘం వారువిమర్శిస్తూఆన్యానికి బియ్యానికి కళ్ళం ధరలు నిర్ణయించాలనీ బియ్యం దొంగ వ్యాపారం చేసేవారిని అరెస్టు చేసేందుకు సరిహద్దులలో తగుజాగ్రత్త తీసుకోవాలనీ సూచిస్తూ నేడొక ప్రకటన చేసింది. వారు తమ ప్రకటనలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఈసేకరణను విరమించాలనీ, మండలం అంతటా బియ్యాన్ని స్వేచ్ఛగా సరఫరా చేసేందుకు తగినన్ని వాగన్‌లను యివ్వాలనీ కోరారు. ఈప్రకటనలో "ఆంధ్ర, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రాలను ఆహారమునకు సంబంధించినంత వరకు స్వయం సమృద్ధి చేయవలెననే ఉద్దేశముతో దక్షిణఆహారమండలాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఈ మండలము స్వయంసమృద్ధికి దగ్గరగాఉంది. కాని ఈ మండలం ఏర్పాటయినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వంవారు ఇక్కడ బియ్యము సేకరణ కొనసాగిస్తూనే యున్నారు. దీనివలన మండలములో ధాన్యాల సరఫరా మాత్రమేగాక మండలాన్ని యేర్పాటుచేసిన లక్ష్యమే దెబ్బతిన్నది. ఇక్కడి ధాన్యాలను ఇతర రాష్ట్రాలకు కూడా పంపుతూ ఉన్నారు. స్వేచ్ఛా వ్యాపారానికి కంట్రోలురేట్లకు ఒకే సమయములో అవకాశము ఇస్తున్నారు. ఈ ఏర్పాటులో అర్థంలేదు. ఈవిధానం వలన పరిస్థితి గందరగోళం కావడమేగాక మండల మంతటా బియ్యం ధరలు పెరిగినవి. మిగులు ప్రాంతాలలో సైతము ధరలు ఆకాశాన్ని అంటుతున్నవి. ఈవిషయాన్ని గురించి మేము రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు వివరిస్తూనే ఉన్నాం. కాని బియ్యం స్వేచ్ఛాపంపకానికి కేంద్ర ప్రభుత్వం అవకాశము ఇవ్వకుండా ఈ సేకరణ మొదలయిన అనవసరపు అడ్డంకులను కలగజేస్తున్నది. మండలములో ఇంకా సేకరణ సాగించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రకటించడం నిరాశకలిగించింది. దేశాన్ని అంతనూ ఒకే ఆహారమండలాన్నిచేయ్యాలని కేంద్రాహారమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ చేసిన సూచనకు మేముహర్షిస్తున్నాం. ఐతేప్రస్తుత పరిస్థితులలో దీనిని అమలుచేయడంలోగల చిక్కులను మేము గుర్తిస్తున్నాము. (స్వ.వి)

ఇండో-చైనాసరిహద్దుపై కమ్యూనిస్టుల వైఖరి

ప్రజలకు తెలియజేయడానికి సమావేశాలు జరపనిర్ణయం

హైదరాబాద్, డిసెం 11

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం డిసెంబర్ 2 నుండి 7 వరకూ యిక్కడ సమావేశమై ఇండో-చైనా సరిహద్దుపై పార్టీజాతీయ కౌన్సిలు తీర్మానాన్ని ఆమోదించినది. పార్టీ వైఖరిని ప్రజలకు స్పష్టపరచడానికి వెంటనే సమావేశాలుజరపాలని కార్యవర్గ సభ్యులు, పార్టీ శాఖలు కోరబడినవి.

ఈ సమావేశానికి 15 గురుసభ్యులు హాజరైనారు. శ్రీ వై. విజయకుమార్ (వైజాగ్) అధ్యక్షత వహించారు.

వచ్చే ఫిబ్రవరిలో జరుగనున్న జనరల్ ఎన్నికల సందర్భముగా కేరళ కమ్యూనిస్టుపార్టీకి విరిగిన విరాళాలు ఇవ్వాలని కార్యవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

పునర్నిర్మించబడిన జాతీయ సేవింగ్సు రాష్ట్రసలహాసంఘ సభ్యురాలిగా శ్రీమతి జ్ఞాన కుమారి హైదరాబాదులో శ్రీమతి మునీర్ జహీరు నియమింపబడినారు.

భారత, దక్షిణాసియా పరిశోధనా కేంద్రం

మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో స్థాపన

మిన్నియాపాలిస్ (మిన్నెసోటా), డిసెంబరు 11

మిన్నెసోటా విశ్వవిద్యాలయానికి ఇటీవలే లభించిన రెండు విరాళాలు-దక్షిణాసియాను గురించి ఎన్నోపుస్తకాలు గల ఏమ్స్ గ్రంథాలయమూ, అధ్యాపక శిక్షణ పరిశోధనల నిమిత్తం 25,000 డాలర్ల గ్రాంటులవల్ల భారత దేశమూ తదితర దక్షిణాసియా దేశాలను గురించి ఇతోధికంగా తెలుసుకోవలసియున్నది.

అమెరికాలో మిషిగన్, షికాగో పెన్సిల్వేనియా, కాలిఫోర్నియా, (బెర్కిలీ), విస్కాన్సిన్ విశ్వవిద్యాలయాల్లో కూడా భారత దేశాన్ని గురించి సవిస్తారంగా బోధన, పరిశోధనము జరుగుతున్నవి.

మిన్నెసోటా విశ్వవిద్యాలయంలో దక్షిణఆసియా పరిశోధన కేంద్రము స్థాపించడానికి అబహుమానాలు పునాదిగా ఉంటవని ఈవిశ్వవిద్యాలయానికి చెందిన గ్రాడ్యుయేట్ స్కూల్ డీన్ థియోడోర్ ఓ. బ్లెజెన్ అన్నారు.

అమెరికాలో భారత దేశాన్ని గురించిన గ్రంథాలు, పత్రికలు, ఇతర ప్రచురణలు విరివిగా గల ప్రయివేటు గ్రంథాలయాలలో ఏమ్స్ సౌత్ ఏషియా లైబ్రరీ ఎంతో ప్రసిద్ధికెక్కినదని ఆ విశ్వవిద్యాలయంవారు ప్రకటించారు. సెయింట్ పాల్స్ (మిన్నెసోటా) నగరములో ఒక గ్రంథ ప్రచురణ కర్త చార్లెస్ లెస్లీ ఏమ్స్ గత 50 సంవత్సరాలుగా సేకరించిన అనేక అమ్యూల్య గ్రంథాలు అందుగలవు.

వీటినియూనివర్సిటీకిమార్చినప్పుడు దక్షిణ ఆసియా గురించి విజ్ఞానం ఆర్జిస్తున్న విద్యావేత్తలకు ఉపకరించేలాగున ప్రత్యేకంగా ఆగ్రంథాలనుఅమరుస్తారని కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

గ్రాడ్యుయేట్లు, అండర్ గ్రాడ్యుయేట్లకు పనికివచ్చే రీతిగాఆవిశ్వవిద్యాలయంవారు తమ వద్దగల దక్షిణ ఆసియాకు సంబంధించిన పుస్తకాలనూ ఏమ్స్ పరిశోధన గ్రంథాలనూ, సమకూర్చుదామనుకొంటున్నారు.

ఇక రెండవ బహుమానం ఏమిటంటే లూయీ డబ్ల్యు. అండ్‌మాన్ హిల్ ఫామిలీ ఫౌండేషన్ ఏడాదికి 5,000 డాలర్ల చొప్పున అయిదేళ్ల వరకూ ఇచ్చే గ్రాంటు.

తిరుగలి యంత్రాల ఉత్పత్తి

హిందూస్థాన్ యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీలో

న్యూఢిల్లీ, డిసెం 11

హిందూస్థాన్ యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయనున్న తిరుగలి యంత్రాల అమ్మకము ధరలు దిగుమతి చేసుకొంటున్న యంత్రాల అమ్మకము ధరలకంటె తక్కువగా వుండగలవనీ యీ సంవత్సరము మార్చిలోగా ఆ ఫ్యాక్టరీ తొలి సారి ఆ యంత్రాలను వుత్పత్తి చేయగలదనీ కేంద్ర పరిశ్రమల మంత్రి, శ్రీ మనూభాయ్ షా నేడు లోకసభలో వెల్లడించారు. ఆ ఫ్యాక్టరీలో వర్తుల స్థంభాకారముగల తిరుగలి యంత్రాలను వుత్పత్తి చేయడానికి ఆ ఫ్యాక్టరీవారు ఇటలీకి చెందిన ఒకసంస్థతో చేసుకొన్న ఒప్పందమువివరాలను ఆయనసంగ్రహముగా తెలియజేశారు. ఆ ఒప్పందము ప్రకారము ఆ యంత్రాలను భారత దేశము, బర్మా, సింహళాలలోనూ, మూడేళ్ళపాటు మాత్రము నేపాలు, పాకిస్తాన్, ఆఫ్‌గనిస్థాన్, థాయ్‌లెండ్, లావోస్‌లలోనూ విక్రయించడానికి ఆ ఫ్యాక్టరీకి ప్రత్యేక హక్కు యివ్వబడినదనీ, హిందూస్థాన్ యంత్ర పనిముట్ల ఫ్యాక్టరీ సిబ్బందిలో కొంత మంది ఇటలీలోని ఆ సంస్థ కర్మాగారములో శిక్షణ యివ్వడానికి కూడ అంగీకరించబడినదనీ, ఆ ఒప్పందము గడువు మీద పడేళ్ళనీ కూడ ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాల ఆహార, వ్యవసాయ శాఖలు

రాష్ట్ర ప్రభుత్వాలయొక్క ఆహార వ్యవసాయ శాఖలను ముఖ్యమంత్రిగాని అనుభవజ్ఞుడైన మంత్రిగాని నిర్వహించాలనీ లేక ముఖ్యమంత్రి అధ్యక్షుడుగాగల మంత్రివర్గము యొక్క ఉపసంఘము అజ్మాయిషీ క్రింద వుండాలనీ ప్రధాన మంత్రి రాష్ట్రాలకు తెలియజేశారనీ అయితే యీ సూచనను యింతవరకు ఎన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణలో పెట్టినదీ తెలియదనీ, ఆహార వ్యవసాయ విషయాల ప్రాముఖ్యము దృష్ట్యా ఆ శాఖలను మరొక మంత్రి నిర్వహించినా ముఖ్యమంత్రులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోగలరని ముఖ్యమంత్రులు తెలియజేశారనీ కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రి, పార్లమెంటరీ కార్యదర్శి, శ్రీ సాదత్ అలీఖాన్, శ్రీ సి. డి. భట్టాచార్య ప్రశ్నకు యిచ్చి సమాధానములో తెలియజేశారు.

రాకపోకలు

వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఇటీవల ప్రారంభింపబడిన పర్యటన కార్యక్రమంలో గొడ్డు మార్పు చేయబడింది. దీని ప్రకారము ఆయన డిసెంబర్ 12వ తేదీ రాత్రి 10-15 గంటలకు బయలుదేరి అనంతపురం, ధర్మవరం, కర్నూలు దుర్గం, రాయదుర్గం, శ్రీ ధగట్లలకు వెడతారు. డిసెంబర్ 16వ తేదీ ఉ- 5- 11 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డిసెంబర్ 11వ తేదీ సా. 3 గంటలకు బయలుదేరి నిజామాబాదు జిల్లా ఎల్లారెడ్డికి వెళ్ళి అదేరోజు రాత్రి 11 గంటలకు హైదరాబాదుకు తిరిగి వచ్చారు.

జగ్గయ్యపేట సబ్ తాలూకా మార్పు

హైదరాబాద్, డిసెం 11

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట తాలూకాలోని మునగాల పరగణా గ్రామాలు 1-7-59వ తేదీనుంచి నల్గొండ జిల్లా హుజూర్‌నగరం తాలూకాకు మార్చబడినందున పునర్నిర్మించబడిన జగ్గయ్యపేట తాలూకాను 1-7-59వ తేదీనుంచి జగ్గయ్యపేట సబ్ తాలూకా అని పిలవడానికి ప్రభుత్వం ఆదేశించింది. ఈ సబ్ తాలూకాలో ఇప్పుడు 2 ఫిర్కాలు వున్నవి. ఇండి పెండెంటు డిప్యూటీ తహశీల్దారు అధీనంలో ఇది వుంటుంది. నందిగామ తాలూకాకు చెందిన గౌరవరం గ్రామాన్ని అదే తేదీనుంచి జగ్గయ్యపేట సబ్ తాలూకాకు మార్చడానికికూడా ప్రభుత్వం ఆదేశించింది.

"కమ్యుటేషన్"కి దరఖాస్తులు

కమ్యుటేషన్ నిమిత్తం పంపే దరఖాస్తుల పరిశీలన సందర్భంలో ఆర్థిక శాఖనుంచి వచ్చిన ఇటీవలి వుత్తర్వుల ననుసరించి, పెన్షనర్‌లు కమ్యుటేషన్ నిమిత్తం పంపే దరఖాస్తులతోపాటు గుర్తింపు చిహ్నాల -మార్క్స్ ఆఫ్ ఐడెంటిఫికేషన్- పరిశీలనకై ఒక ఛాయాచిత్రాన్ని కూడా పంపాలనీ, అవి అకౌంటెంటు జనరల్‌కి పంపబడే దరఖాస్తులలో వ్రాయబడాలనీ హైదరాబాదులోని పెన్షన్ పేమెంటు ఆఫీసు ఇన్‌ఛార్జి ఆఫీసరు తెలియజేస్తున్నారు.

కమ్యూనిటీ రేడియో సెట్లు

రాష్ట్ర ప్రసార శాఖ 1959 ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో రాష్ట్రంలోని 52 గ్రామాలలో కమ్యూనిటీ రేడియో సెట్లులను కొత్తగా నెలకొల్పింది.

రాష్ట్ర జాతీయ పొదుపు సలహా సంఘం

పునర్నిర్మింపబడ్డట్టి రాష్ట్ర జాతీయ పొదుపు సలహా సంఘంలో సభ్యురాలుగా శ్రీమతి మునీర్ జహీరిని ప్రభుత్వము నియమించింది. ఈమె శ్రీమతి జి.కె. హైదా స్థానే నియమింపబడింది. శ్రీమతి హైదా తమ సభ్యత్వాన్ని ఉపసంహరించుకున్నది. ఈ నియామకము తక్షణమే అమల్లోకి వస్తుంది.

ఇండియా విధానం ధర్మబద్ధమైన తాటస్థ్యం

వాషింగ్టన్ జర్నలిస్టుల సభలో శ్రీ పి.వి. రాజగోపాల్ వివరణ

వాషింగ్టన్, డిసెం 11

ఇండియా విధానము ధర్మయుతమైన తటస్థ విధానమనీ, అదిఇండియా చరిత్రలో, ప్రజల మత జీవితములో వేళ్ళు పాతుకొన్నటువంటదనీ ఇండియా రాజకీయ శాస్త్రం ప్రొఫెసర్ ఒకరు ఇక్కడ జర్నలిస్టుల సభలో వివరించారు.

కాపిటల్ ప్రెస్ క్లబ్బు సమావేశములో ఉస్మానియా, యూనివర్సిటీ రాజకీయ శాస్త్ర శాఖ ప్రధానాచార్యుడు ప్రొఫెసర్ పి. వి. రాజగోపాల్ ఉపన్యసిస్తూ, ప్రపంచ శాంతి సాధనే ఇండియా విదేశ విధానంలో ప్రధాన లక్ష్యమని చెప్పారు.

ఇండియా మున్నగు పదకొండు దేశాలను ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ దర్శించడము సంతోషకరమైన విషయమనీ, ఇందువల్ల ప్రపంచ శాంతి సాధనకు రాజకీయ సుస్థిరతకు దోహదమవుతుందనీ శ్రీ రాజగోపాల్ అన్నారు.

రేడియో బ్రాడ్‌కాస్టులలో "అమెరికన్స్ ఆల్" అనే శీర్షికను పది సంవత్సరాలుగా నిర్వహించిన టాడ్ టామ్లిన్సన్ శ్రీ రాజగోపాల్‌ను సభాసదులకు పరిచయము చేశారు. అమెరికా సాంఘిక జీవితములో అన్ని జాతుల వారు పాల్గొనడాన్ని చిత్రించే శీర్షికకు "అమెరికన్స్ ఆల్ -అందరూ అమెరికన్‌లే-" అనే పేరుపెట్టి టాడ్ దానిని నిర్వహించారు.

తన ఉపన్యాసము తరువాత శ్రీ రాజగోపాల్, జర్నలిస్టులు వేసిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

వినిమయ కార్యక్రమము క్రింద రాజకీయ శాస్త్రము బోధిస్తున్నారు.

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం

భారతప్రభుత్వసమాచారశాలలో ఉచితంగా ఫిల్ముల ప్రదర్శన

న్యూఢిల్లీ, డిసెంబరు 11

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలోని భారత ప్రభుత్వ ప్రణాళికా ప్రచారశాఖ డైరెక్టరు కార్యాలయం వారు నెలకొల్పిన సమాచార మందిరంలో ప్రతి సాయంత్రమూ మూడు ఫిల్ములు ప్రదర్శనలు వుచితంగా ఇవ్వబడతాయి. నేడు ప్రదర్శనం ప్రారంభం అయింది. ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్ర ప్రభుత్వాల సమాచార మందిరాల మధ్యనుగల ఆ సమాచార మందిరం ప్రక్కన 800 మంది కూర్చొనడానికి వీలుగల ఆరుగంగ ప్రదర్శనశాల వున్నది. మొదటి ప్రదర్శన రోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమౌతుంది. చివరి ఫిల్ము ప్రదర్శన ర

7 వ సంయుక్త వారం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

* భాగ్య దేవత *

(సారథిస్టుడియో హైద్రాబాద్‌లో తయారుచేయబడినది)

ప్యారడైజ్ - (సన్ టాకీసు) సికింద్రాబాద్.

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30, గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.

(Trupix) వచ్చే యుగ విడుదల.

ముగ్ధులైన ప్రేక్షకులందరు అద్భుతమైన పౌరాణిక చిత్రమని పొగడుచున్నారు.

హోమ్ టాకీసూ సమర్పించు

బసంత్ పిక్చర్స్ వారి

హనుమాన్ పాతాళ విజయం

(అహి మహిరావణుల వధ)

(తెలుగు)

మాటలు-పాటలు: ... డైరెక్షన్ ... మ్యూజిక్ ...

శ్రీ శ్రీ. బాబూభాయి మిస్త్రీ. విజయభాస్కర్.

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

ఆటల సమయములు: 3-0-, 6-30 మరియు 9-30 గం॥

వేటినుండి: లక్ష్మి వరంగల్.

ఫ్రీలు, కాంప్లిమెంటరీలు వెల్ల నేరవు.

చిత్రా విడుదల.

సాగర్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

మార్కండేయ - వరంగల్.

(Trupix) ఈస్ట్ ఇండియా విడుదల.

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసెం 11

(పల్లా ఒక్కంటికి 120 శేర్లు

దొడ్డు బియ్యం	53-0-0 54-0-0
నెంబర్లు కొ॥	56-0-0 57-0-0
సాంబర్లు పా॥	74-0-0 77-0-0
కొత్త సాంబర్లు	60-0-0 61-8-
నూకలు	34-0-0 44-0-0
వరంగల్ సాం. పా॥	83-0-0 84-0-0
కందులు పెద్దవి కొ॥	51-0-0 52-0-0
కందులు చిన్నవి కొ॥	40-0-0 43-8-0
మినుములు	47-0-0 51-0-0
సెనగలు	39-0-0 42-0-0
బెల్లం	57-0-0 70-0-0
పెసళ్ళు కొ॥	49-0-0 52-0-0
తెల్లజొన్నలు	51-0-0 52-0-0
పచ్చ జొన్నలు	39-0-0 40-0-0
మిరపకాయలు	230-0-0 300-0-0
పసుపు	115-0-0 125-0-0
ఉల్లిగడ్డ	18-0-0 25-0-0
చింతపండు కొ॥	160-0-0 210-0-0
తెల్లనువ్వులు	93-0-0 100-0-0
సజ్జలు	40-0-0 43-0-0
పెద్ద కందిపప్పు	80-0-0 85-0-0
చిన్న కందిపప్పు	65-0-0 75-0-0
సెనగపప్పు	49-0-0 50-0-0
పెసరపప్పు	70-0-0 71-0-0
మినుప పప్పు	69-0-0 70-0-0
ఆముదాలు	
లంకపిండి	54-0-0 55-0-0
ఇలాతికాయ చి॥	56-0-0 56-0-0
యెర్ర నువ్వులు	92-0-0 92-8-0
యెర్ర బొబ్బర్లు	

(12 శేర్లమణుగు

అల్లం	7-0-0 8-0-0
యెల్లిగడ్డ	10-0-0 13-0-0
పల్కునూనె	
ఆలుగడ్డలు	4-0-0 4-8-0

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, డిసెం 11

బంగారం	123-4-0
అశోక్ చిపు	123-8-0
సవరను	81-0-0
వెండి (తు॥ 100 కి)	206-0-0
చిల్లర తు 1 కి రు.	2-1-6

శివునేపల్లి మండల కాంగ్రెసు అధ్యక్షుని అకస్మాత్ మృతి

ఘనపురం, డిసెం 9

శివునేపల్లి మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మంగు లక్ష్మి నారాయణ 42 నిన్నటి దినము అకస్మాత్తుగా మరణించినారు. వీరికి నల్గురు కుమారులు ఒక కూతురు, భార్య, తల్లి ఉన్నారు. కడుపునొప్పికయి వైద్యమునిమిత్తము వరంగల్ వైద్యాలయానికి తీసుకు పోతుండగా వరంగల్ చేరేవరకేమృతి చెందినారు. నేడు అంత్యక్రియలు జరిగినవి. సంతాపసూచకముగా నేడు ఘనపురము మార్కెటు మూసివేయ బడినది.

శ్రీ జె. కె. ప్రాణేశాచార్య మృతిపట్ల సంతాప సూచకంగా యీ సాయింత్రం ఎ.పి.సి.సి. కార్యాలయం, నృపతుంగ హైస్కూలు, శ్రీ శారదా కన్యాశాల, కర్ణాటక శిక్షణ సమితులు మూసివేయబడ్డాయి.

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

13 డిసెంబరు ఆదివారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ-8), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 అమరవాణి సంస్కృతకార్యక్రమము, 7-30 రాగ లక్షణము, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం.వా, 8-15హిం.వా, 8-30సి.పాచ్. శ్రీమశంకర్ రావు (ఎ-8), 8-45 పిల్లలకు కొత్త పాటలు -ఉర్దూ-, 9-00 చిన్న పిల్లల కార్యక్రమము ఉర్దూ, 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్. 1-00 రంగవల్లి, 1-30 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్ (ఎ-8), 1-50 తె.వా, 2-00 శాస్త్రీయ సంగీత్ (8), 2-10 ఉ-వా, 2-20 చిన్న పిల్లలకార్యక్రమము, 3-00తరుణ భారతియువకులకార్యక్రమము, 4-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 నగరవాడి 7-00 తె-వా, 7-15 కన్నడశ్రోతలకు 7-30 నాటిక ఉర్దూ, 8 00 నేటి సమస్యలు, 8-45 బంగారిబాయ్ (ఎ-8) 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు (విజయవాడ నుండి రిలే), 9-50 సుగమ్ సంగీత్, 10-00 భక్తిరంజని పాటలు 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 కె.ఎస్. వెంకట రామయ్య: వయొలిన్ (ఎ-8), 9-30 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయసంగీతము -8-, 2-20 హైద్రాబాద్ ఎ వలె, 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వయొలిన్ త్రయము, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 భక్తి సంగీతము -ఎ-8-, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥6-30సుభోదయం, 6-40భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమము, 7-30 ఎ ఐ ఆర్. వాద్య బృందము, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30 పాలవెల్లి చిన్న పిల్లల కార్యక్రమము, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 రేవతీ రత్నస్వామి -ఎ-8-, 1-00 టి. కేశవులు:వయొలిన్, 1-50 తె.వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఉభయ కుశలోపరి 7 40 లలిత్ సంగీతం కె. వెంకటేశ్వర రావు, 8-00 రేవతీరత్నస్వామి (ఎ-8), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8 45 పదవర్ణం: ఓలేటి వెంకటేశ్వర్లు (ఎ-8), 9-00 ఆం.వా, 9-15 లలిత సంగీతము కె. వెంకటరావు, (ఎ-8), 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు సమర్పణ: గండికోట పార్వతి, 9-50 వీణ:నిలయ విద్వాంసులు, 10-00 భక్తిరంజని:తత్వములు, ఎమ్- బాలమురళీకృష్ణ,10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

రాష్ట్రవార్తలు

విశాఖ పట్నం

విశాఖపట్నం జిల్లా కలక్టర్ శ్రీ ఐ. జె. నాయుడు భార్య శ్రీమతి రత్నా నాయుడు మొన్నయిక్కడ గాంధీ స్మారక సత్రానికి శంకుస్థాపనం గావించారు. ఆంధ్రవిశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ వి. ఎస్. కృష్ణ అధ్యక్షత వహించారు.

విశాఖపట్నంలోని కింగ్ జార్జి ఆసుపత్రిలో చికిత్సకై దూరప్రాంతాల నుండి వచ్చే రోగుల సౌకర్యార్థం 40 గదులతో యీ సత్రం నిర్మించబడుతుంది. దీనికి లక్షాపదివేల రూపాయిల ఖర్చవుతుందని అంచనా వేయబడింది. శ్రీమతి రత్నా నాయుడు నెల కొల్పిన కమ్యూనిటీ చెస్టు సంస్థ రు.10 వేలు, కురుప్పం ధర్మనిధి వారు రు,15 వేలు, మరో ఐదుగురు దాతలు రు.12 వేలు యిచ్చారు.

శ్రీకాకుళం

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీఖింసేన్ సచార్ శ్రీమతి లలితా సచార్‌తో కలసి డిసెంబర్ 7 న శ్రీకాకుళం వచ్చారు. కలక్టర్ మోహిబుల్లాస్థానిక ఉద్యోగుల్ని పరిచయంచేశారు.

డిసెంబర్ 8 వ తేదీ సాయంత్రం కలక్టర్ జిల్లా పరిషత్తు సభ్యులనుద్దేశించి ప్రసంగించారు.సభ్యులుఆరోగ్యం విద్యమున్నగు అన్ని రంగాలలోనూ ప్రజాభ్యుదయానికి కృషిచేయాలని ఆయనకోరారు.

గవర్నర్ స్కౌట్ వందనాన్ని స్వీకరించి స్కౌటు పతాకాన్ని ఎగురవేశారు.

శ్రీమతి లలితాసచార్ స్త్రీల వృత్తి విద్యా శిక్షణ కేంద్రంలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయినులు, గ్రామసేవికలకు మంచి డిమాండు ఉంది గనుక యీ విషయమై స్త్రీల శిక్షణకు తాను ప్రాధాన్యం యిస్తానన్నారు.

కరీంనగరం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కరీంనగరంశాఖ వార్షిక సర్వ సభ్య సమావేశం మొన్న జరిగినప్పుడు ఆకస్మికంగా మరణించిన ప్రజారోగ్య శాఖ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టర్ డా॥ ఘాసుద్దీన్ మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించారు. ఈ సమావేశం వార్షిక నివేదికను ఆమోదించినది. సంఘానికి జిల్లా మెడికల్ ఆఫీసర్ డా॥ గులాంనాబి అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు. ఉపాధ్యక్షుడుగా డా॥ కుపు ఫెర్నాగుల్ కార్యదర్శిగా డా॥ జి. సురేంద్రమోహన్ రావు, లైబ్రేరియన్‌గా డా॥జగన్ మోహన్ ఎన్నుకోబడినారు.

సూర్యాపేట

వ్యవసాయ మంత్రి శ్రీరెడ్డిరెడ్డి తిమ్మారెడ్డి సూర్యాపేట పంచాయతీ సమితికి ప్రారంభోత్సవంచేస్తూ ప్రజాభ్యుదయానికి కేటాయించ బడినడబ్బు సక్రమంగా వినియోగించబడటం లేదన్నారు, అందుచే పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు అధికారాల నివ్వాలని ప్రభుత్వము నిర్ణయించినదన్నారు. అధ్యక్షత వహించినకలక్టర్ శ్రీ శ్రావణకుమార్ తమ సమస్యల్ని యిక సమితియే పరిష్కరించుకోవాలనీ, చట్టంలో విస్తృతాధికారాలున్న పనీ అన్నారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి.ఎస్.రెడ్డి కూడా ప్రసంగించారు.

సమితిఅధ్యక్షుడుశ్రీఆర్.రాజేశ్వర రావు మంత్రికిస్వాగతంచెప్పారు.ఉపాధ్యక్షుడు శ్రీ మత్తారెడ్డి స్వాగతపత్రం చదివారు.

మహబూబ్‌నగరం

మహబూబ్‌నగరం ప్రభుత్వం మల్లి పర్వస్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 8 వ తేదీన విద్యార్థుల "స్వయం నిర్వహణ దినోత్సవం"జరిగింది. విద్యార్థులే తరగతుల్ని నిర్వహించారు. శ్రీచిన్నయ్య ప్రిన్స్‌పాల్‌గా వ్యవహరించారు. తరువాత హెడ్‌మాస్టర్ శ్రీ మహ్మద్ షఫి, శ్రీ కె.ఎస్. శర్మ అతిథులకు లేనీటి విందుచేశారు.

లారీక్రిందపడి ఒకనిమృతి

హైద్రాబాద్, డిసెం 11

ఈ ఉదయం టోలీచౌక్‌వద్ద ఒక లారీ క్రిందపడి బాలయ్యఅను క్వారీ వర్కరు చనిపోయాడు. ఆతడు తన స్నేహితుడుపోచయ్యతోపాటుసైకిల్ మీద పోతుండగా యీ ప్రమాదము సంభవించింది. పోచయ్యకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

లారీ డ్రైవర్ అబ్దుల్ ఘనీ అరెస్టు చేయబడ్డాడు.

ఋణాల బాధపడలేక ఆత్మహత్య

ఋణాలు పెరిగిపోయినందున అప్పుల వాళ్ళతో వేగలేక మల్లయ్య అను మున్సిపల్ కార్మికుడు యీవేళ ఆత్మహత్య చేసుకున్నాడు. టప్పాచబూతరావద్ద గల శ్మశాన భూమిలో ఉన్న ఒక చెట్టు కొతడు ఉరిపోసుకొని మరణించాడు.

సంక్షిప్తవార్తలు

అంతర్జాతీయ సమితికి భారతీయుని ఎన్నిక

జెనీవా, డిసెం 11: అంతర్జాతీయ లెబర్ కమ్యూనికేషన్స్ సంఘ సమావేశంలో సహాయ కార్యదర్శిగా భారతీయుడు డా॥ మనోహర్ లాల్ శ్రీవాస్తవను (49) ఎన్నుకోబడినారు. ఓటింగ్‌లో ఆయనకు 58 ఓట్లు రాగా ప్రత్యర్థి ఫతీఘిత్ (ఈజిప్టు)కు 23 ఓట్లే వచ్చినవి.

కాంగ్రెసు సమ్మక పోయినా:

జాన్సీ, డిసెం 11: తమను కాంగ్రెసు అనుమానిస్తున్నా దేశ సంరక్షణకు కమ్యూనిస్టు పార్టీ సర్వ విధాల త్యాగం చేస్తుందని శ్రీ ఎ. కె. గోపాలన్, ఎం.పి. నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

మైసూరు కాలేజీల మూసివేత

మైసూరు, డిసెం 11: కలతల కారణంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ సలహాపై నగరంలోని కళాశాలలన్నీ నిన్నటినుండి డిసెంబర్ 20 వరకూ మూసివేయ బడినవి.

టోక్యోలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

టోక్యో, డిసెం 11: టోక్యోలో నిన్న ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు ప్రశాంతంగా జరిగిపోయినవి. అమెరికా-జపాన్ భద్రతా ఒప్పందాన్ని పునః పరిశీలించడాన్ని ప్రదర్శకులు వ్యతిరేకిస్తున్నారు.

భోపాల్‌లో అరెస్టులు

భోపాల్, డిసెం 11: నిన్న ప్రారంభమైన మధ్యప్రదేశ్ మూడో తరగతి ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంలో 10 మంది సమ్మెదారుల నాయకుల్ని పోలీసులు అరెస్టుచేశారు.

చైనాకు వ్యతిరేకంగా ఆసియా దేశాల కూటమి

రాజకోట, డిసెం 11: చైనా సామ్రాజ్య వాద తత్వాన్ని అరికట్టేందుకు భారత దేశం స్నేహంగా ఉండే ఆసియా దేశాలతో ఐక్య ఫ్రంట్‌ను నెలకొల్పాలని భారతీయ జన సంఘ అధ్యక్షుడు శ్రీ దేవీ ప్రసాద్ ఘోష్ యిక్కడ విలేఖరులగోష్ఠిలో సూచించారు.

తిండిగింజల ప్రభుత్వ వ్యాపారం

న్యూఢిల్లీ, డిసెం 11, ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎం. థోమస్ నేడు రాజ్యసభలో ధరల స్థాయి పెరగకుండా అరికట్టేందుకు పరిస్థితులను బట్టి కొద్దిపాటి సర్దుబాట్లతో తిండిగింజల ప్రభుత్వ వ్యాపారం ప్రవేశపెట్టబడుతుందన్నారు.

జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐక్యరాజ్య సమితి, డిసెం 11: దక్షిణాఫ్రికాలోని భారతీయుల విషయమై వెంటనే ఇండియా, పాకిస్తాన్‌లతో రాయబారాలు ప్రారంభించవలసిందిగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. 66-0 ఓట్లతో జనరల్ అసెంబ్లీ ప్రత్యేక రాజకీయ సంఘం యీ విషయమై ఒక తీర్మానాన్ని ఆమోదించినది.

కైరోలో జయప్రకాశ్

కైరో, డిసెం 11: రెండురోజుల పర్యటన నిమిత్తం యిక్కడికి వచ్చిన భారత సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడు ప్రెసిడెంట్ నాసర్‌ను కలుసుకొని గంటసేపు చర్చలు జరిపారు. "పార్టీ రహిత ప్రజా స్వామ్యం" గురించి వారు మాట్లాడుకొన్నట్లు తెలుస్తున్నది.

దలైలామా పర్యటన

బొరంగాబాద్, డిసెం 11: సాంచీ నుండి బొరంగాబాద్‌కు వచ్చిన దలైలామా అజంతా, ఎల్లోరా గుహల్ని సందర్శిస్తారు. ఆదివారం సాయింత్రం రైలులో బొంబాయి వెళ్ళి పోతారు.

సంస్కృత పత్రికలకు కేంద్రార్థిక సహాయం

న్యూఢిల్లీ, డిసెం 11

సంస్కృత పత్రికలకు ఆర్థిక సహాయము కల్పించాలని కేంద్రసంస్కృత మండలి సిఫార్సుచేసినందున కేంద్ర ప్రభుత్వము సంస్కృతపత్రికల నిర్వాహకులనుండి దరఖాస్తుల్ని కోరుతున్నది

ఈ దరఖాస్తులు కేంద్ర విద్యాశాఖ సంస్కృత విభాగానికి డిసెంబరు 31 లోగా చేరాలి.

శ్రీ ఎస్. సి. ఛటర్జీ

హైద్రాబాద్, డిసెం 11

హిందూమహాసభ మాజీఅధ్యక్షుడు శ్రీ ఎస్.సి. ఛటర్జీ స్వతంత్రపార్టీప్రజాసలహా సంఘం సభ్యుడుగా కోఆప్టుచేసుకోబడ్డారు. ఈసంఘానికి శ్రీ కె. ఎం. మున్షీ అధ్యక్షుడు. ప్రజలకు ప్రభుత్వం పట్లగల ఆరోపణలు కష్టనష్టాలూఉంటే యీసంఘానికి తెలుపవచ్చునని స్వతంత్రపార్టీ జనరల్ సెక్రటరీ ప్రకటించింది

తినడానికి భయపడా?

హ్యూలెట్స్ మిక్చర్

భోజనం తరువాత కర్ణే కడుపు నొప్పికి సుస్థిరముగా నివారణ కలుగును.

పి. జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్

86/A నడుమనియున్న నాయర్ స్ట్రీట్, మద్రాసు-3

CJH.835

శుభవార్త!

కుష్ఠు, బొల్లి వ్యాధిగ్రస్తులు, సంతానము లేనివారు, నపుంసకులు, నపజీవనము, జీవితానందము కొరకు వాల్తేరులోని శ్రీయోగాశ్రమమునకు మరలుడు.

వివరములు కోరువారు 0-12-0 పంపిన ఆశ్రమనివేదిక పంపబడును.

ప్రకటన

కరీంనగరం పశువుల ఆసుపత్రిలో వెటరినరీ కంపౌండర్ల శిక్షణ పొందుటకై కరీంనగరం, నిజామాబాదు జిల్లాలలోని అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తులు కరీంనగరంలోని జిల్లా పశువైద్యాధికారికి 20-12-59 తేదీనాటికి చేరవలెను. దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరీతో పూర్తిచేయబడవలెను. ఈ శిక్షణ ఆరునెలలది. ఒక సంవత్సరమువరకు పొడిగింపబడవచ్చును.

విద్యార్హతలు - వయస్సు:

హెచ్ ఎస్. సి. లేక ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనవారు లేదా అంతకంటె యెక్కువ విద్యార్హతలు కలవారు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. యెక్కువ విద్యార్హతలున్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడును. తమ వయస్సు 1-1-60 తేదీనాటికి 18 సంవత్సరాలకుతక్కువ గాకుండా వున్నవారు, 22 సంవత్సరాలకు మించకుండా వున్నవారు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలెను. విద్యాయోగ్యతలను తెలుపు సర్టిఫికెట్లు, ముల్కీ, వయస్సు, కాండక్టు సర్టిఫికెట్లయొక్క శుద్ధ ప్రతులపై గెజిటెడ్ ఆఫీసర్ సంతకములు చేయించి దరఖాస్తులతో జతపరచవలెను. సర్టిఫికెట్ల అసలుప్రతులను పంపరాదు.

వెనుకబడ్డజాతులకుచెందిన అభ్యర్థులు వారు ఆయాతెగలకుచెందినట్లు తెలుపు సర్టిఫికెట్లను పంపవలెను. 25-12-59 తేదీన శిక్షణకు విద్యార్థులు ఎన్నిక చేయబడుదురు. అట్లు ఎన్నిక చేయబడినవారు 1-1-60 తేదీనజరుగు ఇంటర్వ్యూకి పిలువబడుదురు. అప్పుడు వారు సర్టిఫికెట్ల అసలు ప్రతులతో హాజరుకావలెను.

గమనిక:- దరఖాస్తు ఫారములు కావలసినవారు రూ. 1-2 నయాపైసలు చెల్లించి లేక మనియార్డరుద్వారా పంపి జిల్లా పశువైద్యాధికారి కార్యాలయం కరీంనగరం నుండి పొందవచ్చును.

(సం) జిల్లా పశువైద్యాధికారి,
కరీంనగరం జిల్లా.

4 వ మహత్తర వారము

ఈసంవత్సరము వెలువడిన మేటిసామాజిక కళాఖండము. "ముందడుగు" మీకువినయపూర్వకముగా సమర్పించి మీ మన్ననలు పొందిన నిర్మాతలు

ఎమ్. ఎ. వి. పిక్చర్స్ వారి:

* ఆలుమగలు *

(తెలుగు)

తా॥ జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి.

స్వాతంత్ర్య పోరాటములో ఆంగ్లేయులకు సింహస్వప్నమైన ఆంధ్రయోధుడు కీ॥శే॥ అల్లూరి సీతారామరాజుగారిని స్ఫూర్తిగా నిర్మాయము తెరకెక్కి చేబడింది.

దర్శకత్వం: కృష్ణారావు. సంగీతం: కె. వి. మహాదేవన్. మాటలు, పాటలు: ఆత్రేయ.

కమల్ హైద్రాబాద్ చిత్రా సికింద్రాబాద్ రామా వరంగల్

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

(Trupix) —ప్రభాత్ పిక్చర్స్ విడుదల.

ASP-LIC-AS-12 A TE

1959 బోనసు సంవత్సరం

ఇప్పుడే లాభములతోగల పట్టాను తీసుకోండి!

త్వరలోనే రెండవ మదింపు

1959 డిశంబరు 31 తేదీకి జీవిత భీమా కార్పొరేషను ఆస్తి అప్పుల రెండవ మదింపు జరుగును. ఆ తేదీన అమలులో వుండి అర్హతగల లాభములతో కూడిన పట్టాలన్నీ ఈ మదింపువల్ల తేలే లాభాలను పొందుటకు హక్కును పొందివుండును.

1957 డిశంబరు 31 వ తేదీకి జరిగిన మదింపువల్ల కార్పొరేషను జారీచేసిన లాభాలతోగల పట్టాలపై ఈ క్రిందిరేట్ల ప్రకారము బోనసు ప్రకటించుటకు తగినంత లాభములు తేలినవి:

ఎండోమెంటు భీమా:	సం॥కు రు 1000 ల భీమా మొత్తమునకు రు 14 లు
పూర్తి జీవిత భీమా:	సం॥కు రు 1000 ల భీమా మొత్తమునకు రు 17½ లు

ముఖ్య గమనిక: భీమా మొత్తమును తగ్గించి చెల్లించి వేసిన (పెయిడప్ చేసిన) పట్టాలుగాని లేదా 1959 డిశంబరు 31 వ తేదీకి ముందు మురిగిపోయిన పట్టాలుగాని లాభములను పొందుటకు తగవు. మీ భీమా పట్టాను భద్రముగా వుంచండి. సక్రమముగా ప్రీమియములు చెల్లించండి. రెండవ మదింపువల్ల తేలే లాభములకు మీ పట్టా అర్హత పొందునట్లు చూడండి.

జ్ఞాపకముంచుకోండి 1959-బోనసు సంవత్సరం.

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

హైదరాబాదు లోని పురాతన బ్యాంకింగ్ సంస్థ

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్

ఆకర్షకమైన వడ్డీ రేట్లకు డిపాజిట్లు తీసుకోబడును.

సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2½ శాతము

స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరమునకు 2 శాతము

సంప్రదింపులపై ఫిక్స్‌డ్ మరియు కాల్ డిపాజిట్లకు ప్రత్యేకమైన రేట్లు ఇవ్వబడును.

సరసమైన కిరాయ పద్ధతులపై మీ విలువగల ఆభరణముల నిల్వచేయుటకు

సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.

ప్రపంచములో ఎచ్చటికయిన, సముద్రము విమానము మరియు రైలు ప్రయాణములు చేయుటకు మా ట్రావెల్ డిపార్టుమెంటు ఏర్పాట్లు చేయబడును.

సంప్రతించండి :— టెలిఫోన్ నెం. 4653.

పూర్తి వివరములకు: ఎ. సీతారామయ్య
సెక్రెటరి.
టెలిఫోన్ : 4040 & 4041.

(Saba)

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, డిశంబర్		12
ప్రారంభం	33.	01
ముగింపు	33	10

గొప్పవేలం అమ్మకము

విక్టోరియా జీన్ కాంపౌండ్ లోపల దేవిడి మోసినుల్ ముల్కు నందు, అబిడ్‌రోడ్, హైదరాబాద్ 13-12-1959 ఆదివారమునాడు నుంచి ఫర్నిచర్, క్యూరియోస్, క్రాకరి, కట్లరి, కర్‌టెన్లు, చాందిలరీలు మరియు ఎలక్ట్రికల్ చాందిలరీలు మొదలగునవి వేలం వేయబడును.

సంప్రదించండి:

మదన్ లాల్
గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనీర్స్.
A. A.

పట్టుబడిన భారత పోలీసులపై చైనావారి దౌర్జన్యం

తీవ్రంగా కొట్టి, మంచులో నడిపించి, తిండిలేకుండా చేశారని కరన్‌సింగ్ వివరణ

శ్రీనగర్, డిసెం 11

తానుఅరెస్టయిన మరునాడు చైనా దళాలు తనను తీవ్రంగా కొట్టినట్లు, మూడు రాత్రులు మంచులో నడిపించినట్లు, పడకకు పరుపు యివ్వనట్లు, రెండురోజులు అసలు ఆహారమే యివ్వనట్లు ప్రస్తుతం జమ్ము సైనిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హెడ్ కానిస్టేబిల్ కరన్ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన ప్రకటనను రికార్డుచేసి ఢిల్లీ పంపారు.

హిందీ తెలిసిన ఒక చైనీయుడు తనను,మరో భారతపోలీసును చాలతరచుగా ప్రశ్నలువేసి వేధించుకొని తిన్నట్లుకూడ కరంసింగ్ అన్నారు. తమ శిబిరంవద్ద చైనీయులు ఒకవైద్య శిబిరాన్ని నెలకొల్పినా నిజానికి వైద్య సహాయం ఏమీ తమకు లభించలేదన్నారు. ప్రచారానికయి వారు వైద్య సహాయము చేసినట్లు ఫిల్ము తీశారన్నారు.

చైనీయులు తమపైదాడిచేసినప్పుడు చేతిబాంబులు, మోర్టార్స్‌కూడ ఉపయోగించారని కరన్‌సింగ్ అన్నారు. వాటిని ఉపయోగించ లేదని లోగడ చైనా ప్రకటించినది.

గత అక్టోబరు 21న కాంగా కనుమ వద్ద చైనా దళంచే ఎదుర్కొనబడిన భారతగస్తీదళం తమ మందుగుండు సామగ్రి అయిపోయిన తరువాతనే లొంగిపోయినట్లు కరంసింగ్ పేర్కొన్నారు.

భారత గస్తీ స్థావరానికి తిరిగివస్తుండగా చైనీయులు కాల్పులు జరిపారు. రెండుగంటలపాటు సమరం జరిగింది. చివరకు యికసమరానికి మందుగుండు సామగ్రి లేక భారతీయులు లొంగిపోవలసి వచ్చింది.

చైనావారు భారతీయుల్ని అరెస్టు చేసి చైనాశిబిరానికితీసుకొనిపోయారు. అందులో ఒకరితో నొకరు మాట్లాడే అవకాశము లేకుండా చేశారు. కళ్లకు గంతలుకట్టి ఎక్కడికో తీసుకొని పోయారు. చనిపోయిన భారత పోలీసుల మృతదేహాల్ని గాడిదలపై కట్టి మరునాడు చైనా శిబిరానికి తీసుకొని పోయారు.

లోకసభలో నెహ్రూ ప్రకటన

కరణ్ సింగ్ నివేదికపై యీ వేళ పి. ఎస్. పి. సభ్యుడొకరు వాయిదా తీర్మానం తేగా ప్రధాని శ్రీ నెహ్రూ లోకసభలో ఒక ప్రకటనచేస్తూ ఆనివేదికాంశాల్ని బట్టిచూస్తే చైనీయుల ప్రవర్తన చాల చెడుగా ఉన్నదనీ అదొకవిషాదగాథగా ఉందనీఅన్నారు. తాను సభకు వచ్చే సమయానికి పదినిముషాలు ముందుగామాత్రమేకరణ్ సింగ్ నివేదిక అందిందనీ తాను వివరంగా పరిశీలించలేదనీ తాను భారతీయ ఖైదీల వ్యవహారంమీద లోకసభలో వచ్చే మంగళవారంనాడు ఒక ప్రకటన చేస్తాననీ శ్రీ నెహ్రూ తెలిపారు.

నివేదిక పరిశీలించిన తరువాత చైనాతో తగుచర్యలు గైకొనబడుతాయనికూడా ఆయన అన్నారు.

రాజ్యసభలోకూడా అక్బరలీఖాన్ (కాం) భారత ఖైదీల విషయం ప్రభుత్వ దృష్టికి తేగా అధ్యక్షత వహించిన డిప్యూటీ చైర్‌మన్ శ్రీ కృష్ణమూర్తిరావు ఒక ప్రతిపాదన తేవలసిందిగా సూచించారు.

పేకబీషన్ నివేదికపై లోకసభ వచ్చే గురువారం చర్చించగలదని ప్రకటించారు.

లోకసభలో యీవేళ వర్తమానార్థిక సంవత్సరానికిగాను రు 146516000 విలువ మేరకు సప్లిమెంటరీ డిమాండ్లు ఆమోదింప బడ్డాయి.

గాంధీజీ సోదరి రాలియత్ బెన్ మృతి

రాజకోట, డిసెం 11

మహాత్మా గాంధీ అక్క అయిన 98 సంవత్సరాల రాలియత్ బెన్ నేటి ఉదయం తన పూర్వీకుల గృహంలో యిక్కడ చనిపోయింది

ఆమె గత నెలరోజులుగా బలహీనత వలన బాధపడుతున్నది. గత నెలాఖరున పరిస్థితి మెరుగయినట్లే కనబడింది. కాని నిన్న ఉదయం విషమించినది.

మహాత్మాగాంధీ కుమారుడు రాందాస్ గాంధీ, సోదరుని కుమారుడు నారాయణదాస్ గాంధీ, స్వర్గీయ దర్బార్ గోపాల్‌దాస్ భార్య శ్రీమతి భక్తిబెన్ దేశాయ్ తదితర బంధువులు ఆమె ప్రాణం పోయేటప్పుడు అక్కడే ఉన్నారు.

ఆమె తన సోదరుడు మహాత్మా గాంధీకంటె ఏడేండ్లు పెద్ద, పోర్‌బందర్‌లోనే జన్మించినది. బాల్యదశలో అసలు విద్యాభ్యాసమే చేయలేదు. 14 వ ఏటనే మంచి కుటుంబంలోని వ్యాపారి వనరావణదాస్‌ను వివాహం చేసుకొంది; ఆమె ఏకైక పుత్రుడు 25 ఏండ్ల క్రితమే చనిపోయాడు. ఆమె కుమార్తె మూడేండ్ల క్రితం చనిపోయింది.

ఆమె దైవభక్తితో ఆత్మ విశ్వాసంతో అనేక విషయాలలో తన సోదరుని పోలిన అభిప్రాయాలను కలిగి ఉండేది.

నేటి ఉదయం దహనక్రియలు జరిగినవి. గుజరాత్ ఎం. పి. లు, శాసన సభ్యులు పలువురు పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

న్యూఢిల్లీ, డిసెం 11

దేశంలో చిన్న పరిశ్రమల, కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం పెడుతున్న ఖర్చు 1956-57నుంచి క్రమానుగతంగా పెరుగుతున్నదనీ, ఇది 1956-57 లో 28.48 కోట్లు కాగా 1959-60 లో 41.50 కోట్ల రూ.ల వరకూ వ్యయం కానున్నదనీ పరిశ్రమల మంత్రి శ్రీ మనూభాయిషా లోక్‌సభలో శ్రీ హెచ్. సి. మాథుర్ అడిగిన ప్రశ్నకు ఇచ్చిన జవాబులో తెలియజేశారు.

చిన్న పరిశ్రమలు అధిక సంఖ్యాకులకు బ్రతుకుతెరువును కల్పించడమే కాకుండా నిత్యజీవితావసర వస్తువుల ఉత్పత్తికి తోడ్పడగలవనే అంశాన్ని సయితం దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం తన విధానాలను నిర్ణయిస్తున్నదని, ఇప్పటివరకూ అయిన ఖర్చును బట్టి ఇతరత్రా జరిగిన ఏర్పాట్లనుబట్టి ద్వితీయ పరిణామిక ముగిసేలోగా లఘు పరిశ్రమల అభివృద్ధి సంపూర్ణంగా జరగగలదనే తాము ఆశిస్తున్నామనికూడా శ్రీ మనూభాయి షా తెలియజేశారు.

ఇండొనీషియా కుఎగుమతులు

నూలు బట్టలూ, నూలు వగైరా ఇతర వస్తువులను ఇండొనీషియాకు ఇతోధికంగా ఎగుమతి చేయడానికిగల అవకాశాలను పరిశీలించ వలసిందిగా ప్రభుత్వ వాణిజ్య సంస్థను కోరినామని, 12,500 బేళ్ళ నూలును ఎగుమతి చేయవలసిందిగా ఒక ఇండొనీషియన్ దిగుమతి సంస్థ యీ ఏడాది జూన్ మాసంలో ప్రభుత్వ వాణిజ్య సంస్థను కోరిందని యీ ఉభయదేశాల మధ్య ప్రస్తుతం అమలులోనున్న వాణిజ్య ఒడంబడిక 1959 సంవత్సరాంతంనాటికి ముగియనున్నదని,దీన్ని పునరుద్ధరించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్ చంద్ర లోక్‌సభలో శ్రీ ఖంజీ అడిగినప్రశ్నకు ఇచ్చిన జవాబులో తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు-గడువుపొడిగింపు

సికింద్రాబాదు కె. ఇ. ఎం. హాస్పిటల్‌లో ప్రస్తుత ముగల టౌట్ పేమెంట్ బ్లాకుకు అదనపు కట్టడములు మార్పులకు టెండర్లుతీసుకొనుటకు గల ఆఖరి తేదీని 10-12-1959 సా॥ 3-30 గం॥ బదులు 18-12-1959 సా॥ 3-30 గం॥ పొడిగించ బడినది. టెండరు డాక్యుమెంట్లు 16-12-59 వరకు అమ్మబడునుకు పొంచబడును.

1. కంట్రాక్టు మొత్తము రు. 1,25,000/-
2. చెల్లించవలసిన ధరావతుపైకం రు. 3,125/-
3. టెండరు డాక్యుమెంటు ఖరీదు రు. 12-45 న. పై.
4. పూర్తిచేయుటకు గడువు 6 మాసములు.

సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి.
హెడ్‌క్వార్టర్స్‌సర్కిల్, రెడ్‌హిల్స్, హైదరాబాద్-ద.

నగర వార్తలు

మలక్‌పేట పోయిబ్ స్మారక గ్రంథాలయం

న్యూమలక్‌పేటలోని పోయిబ్ స్మారక గ్రంథాలయము సహాయార్థం గాంధీభవనములో రేపు రాత్రి సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు. విద్యార్థులకు యీ గ్రంథాలయము బాగా సహాయపడుతున్నది. రోషనలీఖాన్, యుద్ధవీర్, బి. రాందేవ్, నర్సింగ్ ప్రసాద్ జైస్వాల్, శ్రీమతి ఫయిజున్నీసాబేగంఎం.ఎల్.సి., ప్రభృతులు యీ కార్యక్రమాన్ని జయప్రదము చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సరూర్‌నగర్ వద్ద ప్రమాదం

హయాత్‌నగర్ నుండి హైదరాబాద్‌కు వస్తున్న ఒక లారీ నవంబర్ 30 వ తేదీ తెల్లవారుజామున సరూర్‌నగర్ సమీపములో రెండు ఎద్దుబండ్లను ఢీకొనగా ఒక ఎద్దు వెంటనే చనిపోయింది. మరో రెండు ఎద్దులు తీవ్రముగా గాయపడినవి. బండివాడు కురుమ కిష్టయ్య తీవ్రముగా గాయపడి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్సను పొందుతున్నాడు. ఈ విషయమై లింగోజీగూడ సర్‌పంచ్ శ్రీ మద్దూరి కామేశ్వరరావు వివరాలతో సహా హోంమంత్రికి, పోలీసు అధికారులకు నివేదించి ఉన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షునికి సన్మానం

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ ఎస్. వెంచు రామానాయుడుఎం.ఎల్.ఏ. నెల్లూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ ఆనెం సంజీవరెడ్డి, ఎం.ఎల్.ఏ. పట్ల గౌరవార్థం నెల్లూరు జిల్లాకు చెందిన సికింద్రాబాద్ ప్రముఖ ముత్యాల వ్యాపారి శ్రీకె. పుల్లయ్య గతరాత్రి తమయింట విందు జరిపారు. శ్రీ వెంకటరెడ్డి, ఎం.ఎల్.ఏ. ప్రభృతులు హాజరైనారు.

గాంధీభవన్ మండల కాంగ్రెసు కమిటీ ఎన్నికలు

హైదరాబాద్, డిసెం 11

8-12-59 తేదీన గాంధీభవన్ మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నికలుజరుగవలసి యుండెను. కాని కొన్ని కారణాలవల్ల జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ ఆర్డరు ఇచ్చి ఆపివేసిరి. అటుతరువాత ఎన్నికలుగూడ జరుగలేదని కార్యదర్శి శ్రీ కె. పాండురంగంముదిరాజ్ ప్రకటిస్తున్నారు.

కార్మిక సంఘాల సమోదు

హైదరాబాద్, డిసెం 11

దుకాణములు, వ్యాపార సంస్థల ఉద్యోగుల సంఘం, కొత్తగూడెం భారత కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదుచేయబడింది ఈసంఘంఅధ్యక్షుడుగా శ్రీఎస్. నారాయణరెడ్డి ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్. వెంకటేశం వ్యవహరిస్తున్నారు.

కరీంనగరం జిల్లా సినిమా ఉద్యోగుల సంఘం, కరీంనగరం పై చట్టము క్రింద నమోదు చేయబడింది. శ్రీయుతులు జి. సంజీవరెడ్డి, వి. అప్పారావు యీ సంఘం అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరిస్తున్నారు.

జగిత్యాల హమాలీల సంఘం, జగిత్యాల యీ చట్టం క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘానికి శ్రీ సంజీవ రెడ్డి అధ్యక్షుడు, శ్రీ ఆర్. సుబ్బారావు ప్రధాన కార్యదర్శి.

స్వస్తిక్ మేను ఫ్యాక్టర్స్ ఇంజనీరింగు ఉద్యోగుల సంఘం, హైదరాబాదు ఇదే చట్టం క్రింద రిజిస్టరు చేయబడింది. శ్రీ అమొలక్‌రామ్ యీ సంఘానికి అధ్యక్షుడు, శ్రీ ముస్తాఖ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి.

కరీంనగరం హమాలీల సంఘం, కరీంనగరం యీ చట్టంక్రింద నమోదు చేయబడింది,

హైదరాబాదులో సర్టిఫైడ్ రేడియోలాజికల్ అసిస్టెంట్స్ కోర్సు (సి. ఆర్. ఏ)

హైదరాబాదు రెడ్‌హిల్స్‌లోని రేడియం ఇనిస్టిట్యూట్, క్యాన్సర్ ఆసుపత్రిలో 1960 జనవరి నుంచి ఆరంభం కానున్న సర్టిఫయిడ్ రేడియోలాజికల్ అసిస్టెంట్స్ కోర్సులో శిక్షణ పొందుటకై నిర్ణీత ఫారములలో దరఖాస్తులు కోరబడుతున్నవి. భారత ప్రభుత్వం ఆమోదించిన పాఠ్యప్రణాళికననుసరించి యీ కోర్సు శిక్షణ 18 నెలలపాటు జరుపబడుతుంది. మరో ఆరు నెలలపాటు ప్రత్యక్ష శిక్షణ ఇవ్వబడుతుంది.

వయస్సు: అభ్యర్థుల వయస్సు 1-1-1960 వ తేదీనాటికి 17 సంవత్సరాలకు తక్కువ కాకుండా, 27 సంవత్సరాలకు మించకుండా వుండవలెను.

విద్యా యోగ్యతలు: ఏదైనా పరిగణింపబడిన విశ్వవిద్యాలయం యొక్క ఇంటర్మీడియేటు పరీక్షలో పదార్థ విజ్ఞాన శాస్త్రం లేదా రసాయన శాస్త్రం అభిమాన విషయంగా తీసుకొని ఉత్తీర్ణులై ఉండవలెను. లేక విశ్వవిద్యాలయంచే పరిగణింపబడిన దీనికి సమానమైన విద్యార్హత కలిగి వుండవలెను. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పరిగణింపబడిన డిప్లొమా గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

స్థానాల సంఖ్య: ఈ కోర్సులో తడవకు 10 మందికి ప్రవేశం ఇవ్వబడుతుంది. వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థుల కొరకు 4 స్థానాలు ప్రత్యేకింపబడతాయి. ఇతర రాష్ట్రాల నుంచి విద్యార్థులు రాని పక్షంలో బాగా వుండు స్థానాలు ఆంధ్రప్రదేశ్ అభ్యర్థులకు కేటాయింపబడుతాయి.

స్టయిపెండు: ఈ కోర్సులో ప్రవేశం లభించిన ప్రతి శిక్షితునికి నెలకు రూ. 60 ల చొప్పున స్టయిపెండు ఇవ్వబడుతుంది. కోర్సులో ప్రవేశం ఇవ్వటానికి ఎన్నిక చేయబడిన ప్రతి అభ్యర్థి, తాను శిక్షణ పూర్తిచేసి నిర్ణీత పరీక్షలో ఉత్తీర్ణుడైన తరువాత కేంద్ర లేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగంలో కనీసం అయిదు సంవత్సరాల పాటైనా పని చేయగలనని తెలుపుతూ నిర్ణీత ఫారములో ఒక బాండు వ్రాసి ఇవ్వవలెను, ఎవరైనా శిక్షితుడు శిక్షణ కాలంలో శిక్షణను విరమించి వెళ్ళినా లేదా బాండు షరతుల ప్రకారము నడుచుకొనక పోయినా అతడికి ముట్టిన స్టయిపెండు మొత్తాన్ని పూర్తిగా తిరిగి ఇవ్వవలసి వుంటుంది.

దరఖాస్తు ఫారములను యీ క్రింద సంతకం చేసిన వారి వద్ద నుంచి పొందవచ్చును.

పూరింపబడిన దరఖాస్తు ఫారములను 31-12-1959 తేదీ సాయంత్రం 5 గంటలలోపుగా దాఖలు చేయవలెను.

అభ్యర్థులు హైదరాబాదులో జరుగు ఇంటర్వ్యూకు అవసరమైన యెడల స్వంత ఖర్చులపై హాజరగుటకు సంసిద్ధులు కావలెను.

(సం)

డా॥ హెచ్. సయ్యద్ అలీ, బి. ఏ, ఎం, బి. బి. ఎస్.
డి. ఎం. ఆర్. డి, ఆర్. సి. పి, అండ్ ఎస్. (ఇంగ్లండు)
డి. ఎం. ఆర్. టి. (లండన్)

సూపరింటెండెంటు, రేడియం ఇనిస్టిట్యూట్, క్యాన్సర్ ఆసుపత్రి
రెడ్‌హిల్స్, హైదరాబాదు.

కావలెను.

వరంగల్ వెటర్నరీ ఆసుపత్రిలో కంపౌండర్ల శిక్షణను పొందుటకై వరంగలు, ఆదిలాబాదు జిల్లాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి. ఇట్టి దరఖాస్తులు జిల్లా పశువైద్య శాఖాధికారి వరంగల్లుకు 20-12-1959 లోగా అందజేయవలయును.

శిక్షణ ఆరునెలలు మాత్రము గాని ఒక సంవత్సరము వరకు పొడిగింపబడవచ్చును. శిక్షణలు మొదటి జనవరికి ప్రారంభమగును. అభ్యర్థులు మెట్రిక్యులేషన్ ప్యాసయినవారు లేదా S.S.L.C. ప్యాసయిన వారు కావలయును. ఇంకను ఎక్కువ చదివినవారికి స్థలము ఇయ్యబడును.

అభ్యర్థుల వయస్సు 1-1-1960 వరకు 18 సం॥ తక్కువగాని- 22 సంవత్సరములకు ఎక్కువగాని ఉండరాదు. నెలకు రూ. 15/- స్టయిపెండు ఇవ్వబడును.

స్కూలు సర్టిఫికెట్టు- వయస్సు- ఆరోగ్య సర్టిఫికెట్టు- స్థానిక సర్టిఫికెట్టు- గెజెటెడ్ ఆఫీసరుగారి సంతకము- వారి ముద్రతో పంపవలయును దరఖాస్తు ఫారములు వరంగల్లు డిస్ట్రిక్టు వెటర్నరీ ఆఫీసరుగారి ఆఫీసులో ఒక రూపాయకు దొరుకును, దరఖాస్తు రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవలయును. లేదా స్వయముగా దాఖలు చేయవచ్చును.

యం. ఆనందరావు.
జి. యం. వి. సి. పి.
డిస్ట్రిక్టు వెటర్నరీ ఆఫీసరు, వరంగల్లు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సుశాఖ కంట్రాక్టర్లవద్దనుండి మరియు ప్రసిద్ధమైన ఫర్ములనుండి యీ దిగువ పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు	బయానామొత్తం చాలాను రూపమున మాత్రమే	పని పూర్తిచేయు కాలము	టెండరు ఫారము ఖరీదు
					రూ. న. పై.
1.	హైదరాబాద్ గోషామహల్ వద్ద 3 బ్లాకులు హెడ్‌కానిస్టేబుల్స్ క్వార్టర్లు రెండంతస్తులవి ఒక్కొక్క బ్లాకులో 2 క్వార్టర్లు క్రింది భాగములోను, 2 క్వార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు. గ్రూపు (ఎ)	86,400/-	2160/-	6 నెలలు	10—26
2.	2 బ్లాకులు పోలీసు కానిస్టేబుల్సు క్వార్టర్లు రెండంతస్తులు. ఒక్కొక్క బ్లాకుకు 8 క్వార్టర్లు క్రింది భాగమున, 8 క్వార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు. గ్రూపు నెం. బి.	1,27000/-	2540/-	8 నెలలు	13—26
3.	డిటో డిటో గ్రూపు నెం. సి.	1,27000/-	2540/-	8 నెలలు	13—26

ది. 23-12-59 సా॥ 3-30 వరకు టెండర్లు యీ దిగువ సంతకముచేసిన అధికారిచే తీసుకొనబడును. అదే తేది సా॥ 4-00 గంటలకు టెండర్లు తెరువబడును. ది. 15-12-59 నుంచి 21-12-59 వరకు ఆఫీసు పనిచేయు వేళలయందు టెండరు ఫారములు, షెడ్యూలు స్పెసిఫికేషన్లుతో సహా ఉదాహరించిన ఖరీదుకు అమ్మబడును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టుచూపగల కంట్రాక్టర్లుమాత్రమే టెండర్లుపంప నర్హులు. పై పనులు యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను. అగ్రిమెంటుబాండుపై సంతకముచేసిన తేదీనుండి పై పనులు పైన ఉదాహరించిన కాలములోగా పూర్తిచేయవలయును.

టి. వీరనాధ్ రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్సు సర్కిల్, హైద్రాబాద్-ద.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సుశాఖ కంట్రాక్టర్లవద్దనుండి మరియు ప్రసిద్ధమైన ఫర్ములనుండి యీ దిగువ పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు	బయానామొత్తం చాలాను రూపమున మాత్రమే	పని పూర్తిచేయు కాలము	టెండరు ఫారము ఖరీదు
					రూ. న. పై.
1.	హైద్రాబాద్ గోషామహల్ వద్ద 3 బ్లాకులు హెడ్‌కానిస్టేబుల్స్ క్వార్టర్లు రెండంతస్తులవి ఒక్కొక్క బ్లాకులో 2 క్వార్టర్లు క్రింది భాగములోను, 2 క్వార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు. గ్రూపు (ఎ)	86,400/-	2160/-	6 నెలలు	10—26
2.	2 బ్లాకులు పోలీసు కానిస్టేబుల్సు క్వార్టర్లు రెండంతస్తులు. ఒక్కొక్క బ్లాకుకు 8 క్వార్టర్లు క్రింది భాగమున, 8 క్వార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు. గ్రూపు నెం. బి.	1,27000/-	2540/-	8 నెలలు	13—26
3.	డిటో డిటో గ్రూపు నెం. సి.	1,27000/-	2540/-	8 నెలలు	13—26

ది. 23-12-59 సా॥ 3-30 వరకు టెండర్లు యీ దిగువ సంతకముచేసిన అధికారిచే తీసుకొనబడును. అదే తేది సా॥ 4-00 గంటలకు టెండర్లు తెరువబడును. ది. 15-12-59 నుంచి 21-12-59 వరకు ఆఫీసు పనిచేయు వేళలయందు టెండరు ఫారములు, షెడ్యూలు స్పెసిఫికేషన్లుతో సహా ఉదాహరించిన ఖరీదుకు అమ్మబడును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టుచూపగల కంట్రాక్టర్లుమాత్రమే టెండర్లుపంప నర్హులు. పై పనులు యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను. అగ్రిమెంటుబాండుపై సంతకముచేసిన తేదీనుండి పై పనులు పైన ఉదాహరించిన కాలములోగా పూర్తిచేయవలయును.

టి. వీరనాధ్ రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్సు సర్కిల్, హైద్రాబాద్-ద.

100%
రెట్టింపు ఉత్పత్తి
చేనేత
మన ఆర్థిక వ్యవస్థలో ఒక కీలక పరిశ్రమ గర్వకారణంకదూ!
1952 లో 11,000 లక్షల గజాలు అయితే 1959 నాటికి 18,500 లక్షల గజాల వస్త్రం ఉత్పత్తిచేసి, చేనేత పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందింది. అయితే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి 22,200 లక్షల గజాల చేనేత వస్త్రాలు తయారుచేయాలని అంచనాలు వేసుకున్నాము. ఈ పరిశ్రమవలన జీవనోపాధి పొందుతున్న 70 లక్షల మంది చేనేత కళాకారులు, సాలినా మన దేశ అవసరాలకు కావలసినదానిలో నాల్గవ వంతుకు పైగా వస్త్రాన్ని ఉత్పత్తిచేస్తున్నారు.
ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు
పోస్టు బాగ్ నెం. 10004, బొంబాయి—1
DA 59/381

ప్రతి ఆట ప్రేక్షకులచే క్రిక్కిరిసి పోవుచున్నది.
చలనచిత్రరంగములో ఒక నూతనాధ్యాయమును సృష్టించిన గొప్ప చిత్రము.
CECIL B DEMILLE'S
"THE TEN COMMAND MENTS"

*** దిటెన్ కమాండ్‌మెంట్స్ ***

టెక్నికలర్, విస్టావిజన్ ప్యారమౌంట్ పిక్చర్
తా॥ చార్లటన్ హెస్టన్, యల్ బ్రెన్నర్, అనిబాక్స్‌టర్, ఎడ్వర్డ్. జి. రాబిన్‌సన్,
దిజార్జిపాజిట్ & జాన్ డెర్క్.
దర్శకత్వం- సిసిల్ బి. డిమిల్.

దీపక్ మహల్- హైదరాబాద్, ఫోన్: 2697.

ప్రతిరోజు 2 ఆటలు: 5-00 & 9-15.
ఆదివారము మరియు సెలవు రోజులలో ఉ॥ 10-30 గం॥ ఆట.
ప్రవేశరుసుము: బాక్స్ రు. 3-50, రిజర్వు రు. 3-00, స్పెషల్ రు. 2-50,
మొదటి తరగతి రు. 1-30 & రెండవ తరగతి రు. 0-78 న. పై
స్త్రీలకు: మొదటి తరగతి రు. 1-80 & రెండవ తరగతి రు. 0-90 న. పై.
హెచ్చు తరగతులకు ఉదయం 11-0 నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.

(Nima)

Edited Printed and Published by N. Narotham Reddy M. A for the Golkonda Publications Ltd at the Golkonda Patrika printing Press Hyderabad (A. P.)